

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## ఎమ్మెల్సీ ఎన్నికలపై టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ లేఖ



### ప్రియమైన రాష్ట్ర ప్రజలకు !

మన రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజాస్వామ్యం నిరంతర దాడికి గురవుతూ వస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 13న జరగనున్న పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికను కూడా ఒక ప్రహసనంగా మార్చాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కనుసన్నల్లో అధికార పార్టీ అన్ని అడ్డదారులు తొక్కుతోంది. ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతంగా మారిన పరిణామాలపై ప్రజలకు, ఓటర్లకు వాస్తవాలు తెలియజేందుకు ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను. అధికారం అంటే ఒక ఉన్నతమైన బాధ్యత. ప్రభుత్వం అంటే ప్రజలకు మంచి చేసేందుకు లభించిన అవకాశం అని భావించే పార్టీ టీడీపీ. ప్రజల అవసరాలు, యువత భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పాలన చేసిన పార్టీ తెలుగుదేశం. 2014లో అధికారంలోకి వచ్చిన తరువాత అనేక క్లిష్ట పరిస్థితులను, సవాళ్లను అధిగమించి రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తెచ్చాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోనే దాదాపు 10 లక్షల ఉద్యోగాలు కల్పించి యువత భవితకు బాటలు వేశాం. 6లక్షల మందికి ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చి వారికి అండగా నిలిచాం. అయితే నేడు ప్రభుత్వ టెర్రరిజంతో పరిశ్రమలు పారిపోతున్నాయి. నిరుద్యోగం పెరిగిపోయింది. యువత భవిష్యత్ అంధకారం అయ్యింది. నేడు ఈ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ గురించి, డీయస్సీ గురించి ఎలా మోసం చేసిందో కూడా చూశాం.

ఇక ప్రభుత్వంలో భాగం అయిన ఉద్యోగులకు ఎప్పుడూ తగిన ప్రాధాన్యం ఇచ్చాం. విభజన కష్టాలు ఉన్నా ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చాం. వారికి తగు గౌరవం ఇచ్చాం. ప్రభుత్వ ఉద్యోగులకు అడిగినంత ఫిట్‌మెంట్ కాదు కదా, కనీసం ఏ నెల జీతం ఆ నెల ఇచ్చే పరిస్థితి కూడా నేడు లేదు. టీచర్లను లిక్కర్ షాపుల వద్ద పెట్టి ఎలా అవమానించారో కూడా రాష్ట్రం మొత్తం చూసింది. ఈ అన్ని అంశాలను యువత, పట్టభద్రులు, ఉద్యోగులు, టీచర్లు గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో రెండేళ్ల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అక్రమాలు మనం చూశాం. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయకుండా హింసకు పాల్పడిరది. అధికార దుర్వినియోగంతో ఎన్నికల్లో పోటీ చేసే హక్కును హరించింది. ఎన్నికల్లో అక్రమాలు అనే విధానానికి అలవాటుపడిన ఈ ప్రభుత్వం, ఇప్పుడు ఆదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున అక్రమాలకు, ఫోర్జరీలకు తెరతీసింది. అడ్డదారులతో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోంది. దీనిపై ప్రజలు, ఓటర్లు చైతన్యంతో వ్యవహరించి కుట్రపూరిత వైసిపికి బుద్ధి చెప్పాలని కోరుతున్నాను. భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు ఎంతో అమూల్యమైనది. తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లు ఎలా వేశారో, ఏ స్థాయి అక్రమాలు చేశారో నాడు చూశాం. అయినా సిగ్గు లేని ఈ వైసీపీ నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్లీ అదే దారిలో వెళుతోంది. బోగస్ ఓట్ల సంస్కృతికి అధికార వైసీపీ మళ్లీ తెరతీసింది. తిరుపతిలో ఇల్లు కూడా లేని ఖాళీ స్థలాల్లో ఓట్లు నమోదు చేశారు. ఇతర ప్రాంతాల వారిని తెచ్చి స్థానికులుగా చూపెట్టి దొంగ ఓట్లు నమోదు చేశారు. పలుచోట్ల ఒకే ఇంటి అడ్రస్‌తో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు నమోదు చేశారు. ఏడవ తరగతి, టెన్త్, ఇంటర్ చదివిన వారిని, నిరక్షరాస్యులను పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేశారు. చివరికి వైసీపీ పార్టీ కార్యాలయం అడ్రస్ పెట్టి కూడా 38 బోగస్ ఓట్లు సృష్టించారు. తిరుపతిలో పలువురు ఓటర్లను ఫోన్‌లో సంప్రదించగా తాము పట్టభద్రులు కాదని, అసలు ఓట్లు ఉన్నట్లు తమకే తెలియదని వారే చెప్పారు. ఆ ఫోన్ రికార్డులు కూడా బయటపడ్డాయి. ఇలా ఒక్క చోట అని కాదు. అనేక ప్రాంతాల్లో విద్యార్హతలు లేని వ్యక్తులను, కార్మికులను తప్పుడు డాక్యుమెంట్లతో ఓటర్లుగా నమోదు చేశారు. రాజకీయ పక్షాల పరిశీలనలో బూత్‌ల వారీగా ఈ బోగస్ ఓట్ల బండారం బయటపడిరది.

తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలోని ఒక్క తిరుపతి నగరంలోనే 7 వేలకు పైగా దొంగ ఓట్లు చేర్పించారు. ఇక ఉత్తరాంధ్రలో 5 వేలకు పైగా బోగస్ ఓట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇవి ఇప్పటి వరకు బయట పడిన సంఖ్య మాత్రమే. మూడు పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల ఓటర్ల జాబితాలో 20-30 శాతం వరకు దొంగ ఓట్లు ఉంటాయని పరిశీలనలో తేలింది. బోగస్ ఓట్ల బాగోతంపై ఆధారాలతో సహా తెలుగుదేశం పార్టీ, ఇతర రాజకీయ పక్షాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఆధారాలు పంపి చర్యలు తీసుకోవాలని కోరడం కూడా జరిగింది. దొంగ సర్టిఫికెట్ల ఆధారంగా పట్టభద్ర ఓటరు హక్కు పొందటం తీవ్ర నేరం. దీనికి పాల్పడినవారు శిక్షార్హులవుతారు. అట్టి వారిని పోలింగ్ సమయంలోనూ, ఆ తరువాత కూడా గుర్తించి శిక్షించే వీలుంది. అందువలన అధికార పార్టీ ప్రోత్సాహంతో దొంగ ఓటు హక్కు పొందినవారు పోలింగ్ తేదీన ఓటు వేయడానికి బూతుల వద్దకు వెళ్లవద్దని కోరుతున్నాను. ఇక ఈ బోగస్ ఓట్లతో పాటు కానుకలు ఇచ్చి వైసీపీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేస్తోంది. ఓటర్లకు పెద్ద ఎత్తున వెండి నాణేలు పంచుతున్నట్లు తేలింది. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలో కల్తీ లిక్కర్ స్కాంలో అరెస్టై, నేడు బెయిల్‌పై ఉన్న వ్యక్తిని వైసీపీ పోటీలో పెట్టి అతనికి ఓట్లు వేసి గెలిపించమని అధికార పార్టీ గ్రాడ్యుయేట్లను కోరడాన్ని ప్రజలు గమనించాలి. టీచర్లు, గ్రాడ్యుయేట్లను గుర్తించి వారికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఇచ్చి ప్రలోభపెట్టే స్థాయికి అధికార పార్టీ దిగజారింది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు. అందుకే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మేము పిడిఎఫ్‌తో ఒక అవగాహనకు వచ్చాం. ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్థానాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాకు మొదటి ప్రాధాన్య ఓటు వేసిన తరువాత రెండో ప్రాధాన్య ఓటు పీడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని ప్రజలను, మా మద్దతుదారులను కోరుతున్నాం. ఇదే సందర్భంలో పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటు వేసిన ఓటర్లను వారి రెండో ప్రాధాన్య ఓటు మాకు వేయాలని కోరుతున్నాం. ఉపాధ్యాయ ఎన్నికల్లో టీడీపీ పోటీలో లేనందునవల్ల టీడీపీ సానుభూతిపరులు పశ్చిమ రాయలసీమ టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్‌కు ఓటు వేయాలని కోరుతున్నాను. తూర్పు రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్, పిడిఎఫ్‌లకు మొదటి మరియు రెండో ప్రాధాన్యత ఓట్లు వేయాలని కోరుతున్నా. ఓట్లు చీలిపోవడం ద్వారా దుర్మార్గమైన వైసీపీ ఎట్టి పరిస్థితుల్లోను గెలవడానికి వీలు లేదు. అందుకే రెండో ప్రాధాన్య ఓటు విషయంలో పరస్పర మార్పిడి జరగాల్సి ఉంది. దీన్ని ఓటర్లు అంతా గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాము.

పతనం అంచులో ఉన్న రాష్ట్ర పునర్నిర్మాణానికి బాధ్యతతో, చైతన్యంతో ఓటు వేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఉపాధ్యాయులు, పట్టభద్రులకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

తెలుగుదేశం పార్టీ నుంచి ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవిరావు గారిని, తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్ గారిని, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారిని, తెలుగుదేశం బలపరుస్తున్న వారిని మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మీ

(నారా చంద్రబాబు నాయుడు)



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ప్రజల అవసరాలు, యువత భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని పాలన చేసిన పార్టీ తెలుగుదేశం. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో దాదాపు 10లక్షల ఉద్యోగాలు కల్పించి యువత భవితకు బాటలు వేశాం. 6లక్షలమందికి రూ. 2వేలు వంతున నిరుద్యోగ భృతి ఇచ్చి వారికి అండగా నిలిచాం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# పట్టభద్రులంటే అధికార పార్టీకి అంత చులకనా?



**నేర నేపథ్యం వున్నవారు అభ్యర్థులా!**

**జాబ్స్ నిల్.. గంజాయి ఫుల్**

**సామాన్యులపై బాదుడే బాదుడు**

**ఉద్యోగులకు జీతం ఇవ్వటమే బంపరాఫరా?**

**రాష్ట్ర భవిష్యత్ చక్కదిద్దే అవకాశం విద్యావంతుల ముంగిట**

**అరాచక పాలన అంతానికి పట్టభద్రుల తీర్పే కీలకం**

ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్‌కు కీలకం కానున్నాయి. వ్యవస్థలు నిర్వీర్యమై, అభివృద్ధి అడుగంటి అన్నిరంగాలలో అధోగతి పాలై భావితరాల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారయింది. ఈ స్థితిలో పరిస్థితులు చక్కదిద్దేందుకు పట్టభద్రుల ముంగిట సువర్ణావకాశం నిలిచింది. చట్టసభల్లో విద్యావంతుల గళాన్ని వినిపించే సదుద్దేశంతో పట్టభద్రుల కోసం ప్రత్యేకంగా నియోజకవర్గం ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుత అధికార పార్టీ వైఖరి ఆ ఉద్దేశాన్ని నీరు గార్చటమే గాక, రాష్ట్రంలోని పట్టభద్రులు అందరినీ అవమాన పరిచేదిగా వుంది. అక్రమ మద్యం కేసులో అరెస్ట్ అయి బెయిల్ పై వున్న వ్యక్తిని రాయలసీమ తూర్పు నియోజకవర్గం అభ్యర్థిగా నిలిపింది. అదేవిధంగా ఒకదళిత యువకుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేయటం తో పాటు వివిధ రకాల అక్రమ వ్యాపారాలలో నిందితునిగా ఉన్న ఒక ఎమ్మెల్సీ కి అనుచరుడిని ఉత్తరాంధ్రలో ఎన్నికల బరిలో నిలిపారు. దీన్ని బట్టి అధికార పార్టీ నాయకులకు పట్టభద్రులు అంటే ఎంత చులకనభావం వుందో అర్థమవుతోంది. సాంకేతికంగా అభ్యర్థి నేరమయ జీవితం ఎన్నికలలో పోటీకి ఆటంకం కాకపోవచ్చు. కానీ ఆ విధమైన అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా అధికార పార్టీ ఏవిధమైన సందేశం ఇస్తున్నట్లు? తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది అనే అహంభావ ధోరణికి నిదర్శనం కాదా? ఇప్పటికే భావి తరాల భవిష్యత్ అంధకారమై వున్న తరుణంలో, ప్రలోభాలు లేదా ఇతరత్రా కారణాలతో నేరమయ ఆరోపణలు వున్న వారిని ఎన్నుకుంటే పరిస్థితులు మరెంత దుర్భరంగా మారతాయో ప్రతి ఒక్కరూ

11లో

# చట్టాన్ని గౌరవించి జిల్లాను వీడుతున్నా

## యువగళంకు విరామం ప్రకటించిన లోకేష్

- ఎన్నికల కోడ్ దృష్ట్యా 12,13 తేదీల్లో పాదయాత్రకు బ్రేక్
- హైదరాబాద్ బయలుదేరి వెళ్లిన లోకేష్
- 14న పాదయాత్ర పునః ప్రారంభం
- విడిది కేంద్రం వద్ద అధికారుల హల్చల్

తాను స్థానికంగా అన్నమయ్య జిల్లా కంటేవారిపల్లి విడిది కేంద్రంలో ఉండేందుకు మినహాయింపు ఇవ్వాలని లోకేష్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసేందుకు ముందుగానే నిర్ణయించుకున్నందున స్థానికంగా ఉండేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2013లో చంద్రబాబు వస్తున్నా మీకోసం పాదయాత్రకు ఇచ్చిన మినహాయింపును లోకేష్ ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. తూర్పుగోదావరి జిల్లాలో తమ అధినేత చంద్రబాబు పాదయాత్రకు ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఇచ్చారని లోకేష్ గుర్తుచేశారు. ఎన్నికల సంఘం అనుమతి కోసం లోకేష్ చాలా సేపు వేచి చూశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రస్తుతం నియోజకవర్గం వీడాలంటూ లోకేష్‌కు ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం సమాధానం పంపింది. దీంతో ఎన్నికల సంఘాన్ని, చట్టాలను గౌరవించి జిల్లా వీడుతున్నట్లు ప్రకటించి, అనంతరం లోకేష్ హైదరాబాదు బయలుదేరి వెళ్లారు.

**విడిది కేంద్రం ఖాళీ చేయాలంటూ అధికారుల హంగామ**

యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ నాయకులు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. యువగళం పాదయాత్రలో రోజురోజుకూ జనప్రభంజనం వెల్లువెత్తుతుండటంతో అధికార పార్టీ నాయకులకు ముచ్చెమటలు పడుతున్నాయి. దీంతో వారు ఏవిధంగానైనా పాదయాత్రను నిలుపుదల చేయాలని అధికార యంత్రాంగంపై వత్తిడి చేయసాగారు. తాజాగా తంబళ్లపల్లి నియోజకవర్గంలో శనివారం యువగళం పాదయాత్ర వద్ద అధికారులు నానా హంగామా చేశారు.



తెల్లవారు జామున 4 గంటలకు ఎంఆర్‌ఓ తంబళ్లపల్లె నియోజకవర్గంలో లోకేష్ బస చేస్తున్న నందిరెడ్డివారిపల్లి క్యాంప్ సైట్ కి చేరుకున్నారు. వివాదాల్లో ఉన్న సైట్ వెంటనే ఖాళీ చెయ్యాలని చెప్పారు. లోకేష్ ని కలవాలి అంటూ ఎంఆర్‌ఓ హల్ చల్ చేశారు. సంబంధిత భూమి యజమాని వచ్చి ఎటువంటి వివాదాలు లేవంటూ కోర్టు ఉత్తర్వులు, భూమి పత్రాలు చూపించడంతో ఎంఆర్‌ఓ సైలెంట్‌గా వెనుదిరిగారు. అయినా అధికారులపై ఒత్తిళ్లు ఆగలేదు. క్యాంప్ సైట్ లో ఉండగానే అధికారులకి పెద్దిరెడ్డి సోదరుడు ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి ఫోన్ చేసి " మీరంతా ఏం పీకుతున్నారు అంటూ అధికారులపై దుర్భాషలాడుతూ లోకేష్

2లో



చూసావా మా బాస్ పరిపాలనలో జీతాలివ్వడం గురించి కూడా గొప్పలు చెబుతాం!



శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలను తెలుగుదేశం

# 3 చోట్లా గెలుపు దిశగా..

- పట్టభద్ర నియోజకవర్గాల్లో పకడ్బందీ వ్యూహం
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం
- బోగస్ ఓట్ల ఏరివేతపై దృష్టి
- బోగస్ ఓట్లపై ఫిర్యాదులు

పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ ఎన్నికలలో విజయం సాధించేందుకు పకడ్బందీ వ్యూహరచన చేశారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ తూర్పు, రాయలసీమ పశ్చిమ నియోజకవర్గాల నుంచి టిడిపి అభ్యర్థులుగా డాక్టర్ వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లను నిలపటం లోనే చంద్రబాబు వైఖరి స్పష్టం అవుతోంది. ముగ్గురూ విద్యావంతులు, వివాదరహితులు, సమర్థులు కావటం పార్టీ శ్రేణుల్లో గెలుపు ధీమా

11లో

చైతన్యరథం

# తంబళ్లపల్లిలో యువనేతకు అపూర్వ స్వాగతం

**రోడ్ల వెంట బారులు తీరిన జనం - లోకేష్‌ను కలిసి మొర పెట్టుకున్న మహిళలు, వృద్ధులు**





అరాచక పాలన అంతమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 41వరోజు తంబళ్లపల్లి నియోజకవర్గం కురబలకోట మండలంలో కొనసాగింది. తంబళ్లపల్లి నియోజకవర్గం కురబలకోట మండలం నందిరెడ్డివారిపల్లి విడిది కేంద్రం నుంచి శనివారం ఉదయం పాదయాత్ర ప్రారంభమైంది. దారిపొడవునా జనం నీరాజనాలు పట్టారు. పుంగనూరు, పీలేరు, మదనపల్లి నియోజకవర్గాల్లో పాదయాత్రకు లభించిన అనూహ్య స్పందనతో కళ్లు బైర్లుకమ్మిన పాపాల



పెద్దిరెడ్డి అండ్ కో యువగళాన్ని అడ్డుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేశారు. తాజాగా శనివారం తెల్లవారుజామున 4గంటలకు స్థానిక ఎమ్మార్వో పోలీసులను వెంటబెట్టుకొని యువనేత బసచేసిన నందిరెడ్డివారిపల్లి విడిది కేంద్రం వద్దకు వచ్చారు. విడిది చేసిన స్థలం వివాదాల్లో ఉందని, వెంటనే ఖాళీచేయాలంటూ వత్తిడితెచ్చారు. అయితే అప్పటికే అప్రమత్తమైన స్థానిక నేతలు స్థల యజమానికి అనుకూలంగా ఇచ్చిన కోర్టు ఉత్తర్వుల కాపీని చూపారు. అయినప్పటికీ వివాదంలో ఉందని అధికారులు



వితండవాదం చేయగా, అనవసరంగా గొడవలు వద్దని, మరికొద్దిగంటల్లో పాదయాత్ర మొదలయ్యాక ఎవరూ ఇక్కడ ఉండరని నాయకులు చెప్పడంతో ఎమ్మార్వో వెనక్కితగ్గారు.

**యువనేతను కలసిన మహిళలు, వృద్ధులు!**

తంబళ్లపల్లి నియోజకవర్గం అంగళ్లు గ్రామంలో యువనేత నారా లోకేష్ కి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. లోకేష్ ని చూసేందుకు ప్రజలు భారీఎత్తున రోడ్లపైకి వచ్చారు. అంగళ్లు గ్రామంలోని యువత, మహిళలు, వృద్ధులు యువనేతను కలిసి తమ బాధలు చెప్పుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపలీతంగా పెరిగిపోయాయని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ కట్ చేశారంటూ పలువురు వృద్ధులు వాపోయారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక బెంగుళూరు వలస వెళ్లామని అంగళ్లు యువత యువనేతకు తెలిపారు. లోకేష్ స్పందిస్తూ... జగన్ పాలనలో అందరూ బాధితులేనన్నారు. జగన్ పెట్రోల్, డీజల్ పై వేస్తున్న అసాధారణ పన్నుల వలనే నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. టిడిపి అధికారలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం. జగన్ అడ్డగోలుగా పెంచిన అన్ని పన్నులు తగ్గిస్తాం. పేద వాడిపై పన్నుల భారం తగ్గిస్తాం. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం 6లక్షల పెన్షన్లు కట్ చేసింది. ఆఖరికి చెత్త పన్ను కూడా పెన్షన్ లో కట్ చేసే దారుణమైన సర్కారు జగన్ ప్రభుత్వం. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్హులైన అందరికీ



పెన్షన్లు ఇచ్చి తీరుతాం. జగన్ దెబ్బకి రాష్ట్రంలో కంపెనీలు అన్ని బై బై ఏపి అన్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లోనే పెద్ద కంపెనీలు రాష్ట్రానికి రాబోతున్నాయి. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్సహిస్తాం.

**యువనేత ఎదుట వ్యక్తమైన అభిప్రాయాలు:**

**భూములు కోల్పోయాం.... ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇప్పించండి**

-ముదివేడు రిజర్వాయర్ నిర్వాసిత రైతుల విన్నపం

ముదివేడు రిజర్వాయర్ కారణంగా శితివారిపల్లి, కొత్తపల్లికి చెందిన 300 కుటుంబాల వారం భూములు కోల్పోయాం. మాకు చెందిన 1020 ఎకరాల విస్తీర్ణం గల సాగుభూమికి ఎలాంటి పరిహారం ఇవ్వకుండా ఈ ప్రభుత్వం పనులు చేస్తోంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నీ సమస్యలే. భూమిలేని పేదలకు రూ.5లక్షల పరిహారం ఇవ్వాలి. ముంపునకు గురవుతున్న ఒక్కో ఎకరాకు భూసేకరణ చట్టం ప్రకారం రూ.40 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. భూములు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలి. ఇవేమీ ఇవ్వకుండా మా భూములు లాక్కోవడం అన్యాయం. మేము ఎలా బతకాలి? టిడిపి అధికారంలోకి వచ్చాక నిర్వాసితులను ఆదుకోండి.

**సీఎఫ్సీ ఏర్పాటు చేస్తే మా ఇబ్బందులు పోతాయి**

- ఏ.బాలాజీ, కంటెవారిపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గం

గత ప్రభుత్వంలో అంగళ్లలో సీఎఫ్సీ ఏర్పాటు చేయడం వల్ల 30 కుటుంబాలు అక్కడే ఉంటూ..కుమ్మర వృత్తిని



కొనసాగిస్తున్నాయి. దీంతో వారికి ఆర్థిక భారం చాలా తగ్గింది. కంటెవారిపల్లిలో కూడా సీఎఫ్సీ ఏర్పాటు చేస్తే అందరం ఒకే చోట పని చేసుకుంటాం. దీనివల్ల మార్కెటింగ్ సౌకర్యం మెరుగుపడుతుంది. 30 ఏళ్ల నుండి ఈ వృత్తిలో ఉంటున్నా..ఆర్థికంగా బలపడలేకపోయాం. ప్రస్తుత ప్రభుత్వంలో శాలివాహన కార్పొరేషన్ ద్వారా ఒక్క రుణం కూడా మంజూరు కాలేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఆదుకోండి.

**అభిమాన నాయకున్ని చూసేందుకు కదిరి నుండి వచ్చా**

-ఊసన్న, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.



ఎనిమిదేళ్ల క్రితం నాకు పక్షవాత లక్షణాలు వచ్చాయి. అప్పుడు సాయం కోసం నారా లోకేష్ ను కలిసిన వెంటనే రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు. దీంతో నేను వైద్యం చేయించుకున్నా. తర్వాత వెళ్లి కలుద్దామంటే పొలం పనులు, ఆరోగ్య సమస్యల నిమిత్తం వెళ్లలేకపోయా. కానీ ఇప్పుడు అంగళ్లు వస్తున్నారని తెలుసుకుని చూద్దామని వచ్చా. ఆనాడు లోకేష్ సాయం చేయకపోతే నేను మంచానికే పరిమితం అయ్యేవాణ్ణి.







# గొర్రెల మేత కోసం బీడు భూములు కేటాయిస్తాం

**- కురుబలకు నారా లోకేష్ హామీ -**



టిడిపి అధికారంలోకి రాగానే గొర్రెలు మేపుకోవటానికి బీడు భూములు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా తంబళ్ళపల్లి నియోజకవర్గం నందిరెడ్డివారిపల్లి విశ్వం కాలేజ్ వద్ద శనివారం కురుబ సామాజిక వర్గీయులు లోకేష్ తో సమావేశమయ్యారు. రాయలసీమ జిల్లాల్లో కురుబాలు ఎక్కువగా గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా గొర్రెలు, గొర్రెల కాపరులు మరణిస్తే ఎటువంటి సహాయం అందటం లేదని, గొర్రెల మేత కోసం బీడు భూములు కేటాయించాలని, కురుబాలకు ప్రత్యేక పూజా విధానం, దేవాలయాలు వున్నాయని, వాటిని అభివృద్ధి చేసి నిత్య పూజ, కైంకార్యాలు చేసే అర్చకులకు గౌరవవేతనం కల్పించాలని, గొరవయ్యలు, ఉన్ని కమ్మిల్లనేత వారికి పెంషన్లు మంజూరు చేయాలని వారు లోకేష్ ను కోరారు. కురుబా కులంలో సంచారజాతి అయిన కురువలకు (మాదాసు, మాదారి) ఎస్సీ సర్టిఫికేట్ లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించి కురుబాల కోసం తొలుత కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి కృషి చేసింది టిడిపియేనని చెప్పారు. కురుబ సామాజిక వర్గానికి చెందిన ఎస్ రామచంద్రారెడ్డి, బి కె పార్థసారధి, బత్తిన వెంకటరాముడు లకు ఎమ్మెల్యేగా, ఎంపీగా, జెడ్పీ ఛైర్మన్ గా టిడిపి అవకాశం కల్పించిందన్నారు. కురుబల ఆరాధ్య దైవం కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కురుబ భవనాల ఏర్పాటుకు నిధులు కేటాయించగలమని చెప్పారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబు సిఎం అయ్యేందుకు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# 3 చోట్లా గెలుపు దిశగా..

(మొదటిపేజ తరువాయి)

కనబడుతోంది. అయితే చంద్రబాబు అనుక్షణం అప్రమత్తంగా వుంటూ పార్టీ శ్రేణులకు ప్రతిరోజూ దిశానిర్దేశం చేస్తున్నారు. పార్టీ లో సీనియర్ నాయకులు, రాష్ట్ర స్థాయి కమిటీలో వివిధ హెూదాలలో వున్నవారిని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పరిశీలకులుగా పంపించారు. వారంతా వారికి కేటాయించిన నియోజకవర్గాలలో వివిధ సంఘాలతో సమావేశాలు నిర్వహించటంతో పాటు ఇంటింటి ప్రచారం జరుపుతున్నారు. చంద్రబాబు క్రమం తప్పకుండా వీడియో, టెలీ కాన్ఫరెన్స్ ల ద్వారా ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇంచార్జీ లు, పరిశీలకులు, క్లస్టర్, బూత్ ఇంచార్జీ లతో సమావేశాలు నిర్వహిస్తూ వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. అంతకు ముందుగానే బూత్ ల వారీగా సమాచారాన్ని చంద్రబాబు ముందుగానే తెప్పించి తన వద్ద వుంచుకుంటున్నారు. దాని ఆధారంగా బూత్ ల వారీగా చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేస్తున్నారు. ప్రధానంగా బోగస్ ఓట్లు పై బూత్ ల వారీగా జల్లెడ పడుతున్నారు. ఆ క్రమంలోనే రాయలసీమ తూర్పు పరిధిలో పలు అక్రమాలు బయటపడ్డాయి. వాటిపై పోలీసు స్టేషన్ లలో కేసు నమోదు చేయించటం తో పాటు, రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘానికి సైతం ఫిర్యాదులు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. దొంగ ఓటు వేయకుండా, అడ్డుకోవడమే గాక, దానిని నమోదు చేసిన వారిపై సైతం టిడిపి చట్టపరంగా చర్యలకు ఉపక్రమించడం తో అధికార యంత్రాంగంలోనూ అలజడి మొదలైంది. టిడిపి పోటీ చేస్తున్న మూడు స్థానాల్లోనూ అభ్యర్థులను గెలిపించి తీరాలన్న పట్టుదల, పార్టీ శ్రేణుల్లో కానవస్తోంది.



ఎమ్మెల్సీ రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు మద్దతుగా శనివారం పర్చూరు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ పరిశీలకులను భీమనేని వందనాదేవి

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# అన్ని నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ క్లస్టర్‌లు ఏర్పాటు

**- నారా లోకేష్ వెల్లడి**



టిడిపి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టనున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. జగన్ దెబ్బకు రాష్ట్రంలోని కమపెనీలు బై బై అంటూ తరలి వెళ్లిపోతున్నాయని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం లోకేష్ కు అంగళ్లలో ఘనస్వాగతం లభించింది.ఈ సందర్భంగా అక్కడి యువత, మహిళలు, వృద్ధులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గంలోనూ ఇండస్ట్రియల్ క్లస్టర్ లను ఏర్పాటు చేసి చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్సహిస్తామని లోకేష్ చెప్పారు. రాష్ట్రంలో 6లక్షల మందికి ప్రస్తుత ప్రభుత్వం పెన్షన్ లు కట్ చేసిందని చెప్పారు. అర్హులైన వారందరికి పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో అందరూ బాధితులేనని చెప్పారు. పెట్రోలు, డీజీలు పై వేస్తున్న అసాధారణ పన్నుల కారణంగానే నిత్యవసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే జగన్ అడ్డగోలుగా పెంచిన పన్నులు అన్నింటిని తగ్గిస్తామని, పేదవానిపై పన్నుల భారం లేకుండా చేస్తామని చెప్పారు.

# పట్టభద్రులంటే అధికార పార్టీకి అంత చులకనా?

(మొదటిపేజ తరువాయి)

ఆలోచించాల్సిన అవసరముంది. అంతేగాక పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు విచ్చలవిడిగా నమోదయ్యాయి. దొంగ ఓట్ల నమోదులో అధికార పార్టీ మరీ బరితెగించినట్టు స్పష్టమవుతోంది. చివరకు వైసీపీ కార్యాలయం చిరునామా తోనో పెద్ద సంఖ్యలో ఓట్లు నమోదు కావటం అధికార పార్టీ బరి తెగింపు కు పరాకాష్ట. వాలంటరీ వ్యవస్థను యధేచ్ఛగా దుర్వినియోగం చేసింది. వీటన్నింటి పైనా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం రాజ్యాంగ సంస్థలకు ఫిర్యాదు ఇవ్వటంతో పాటు న్యాయ పోరాటానికి సిద్ధం అవుతోంది. అయితే ఈ విధమైన అరాచకాలను అడ్డుకొని అధికార పార్టీకి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత కేవలం ప్రతిపక్ష పార్టీల దేనా? విద్యావంతులు అందరూ ఎంతో విజ్ఞతతో ఆలోచించాల్సిన తరుణమిది. అధికార పార్టీ అరాచకాలను అడ్డుకొని, ఈ రాష్ట్ర భవిష్యత్ ను చక్కదిద్దే శక్తి విద్యావంతులు అందరిపైనా వున్నది. విద్యావంతులు తలచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు.

గత ఎన్నికలలో ఒక్క ఛాన్స్ ఎంత విధ్వంసానికి దారితీసిందీ ప్రతి ఒక్కరూ చూస్తున్నారు. ప్రజలు నమ్మి అధికారం అప్పగిస్తే వారి భవిష్యత్ ను చీకటి మయం చేశారు. దొంగ ఓట్లు, డబ్బు, మద్యం, అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు తో ఎన్నికలలో గెలవగలమని విర్రవీగుతున్న అధికార పార్టీ నాయకులకు కనువిప్పు కలిగించే విధంగా పట్టభద్రుల తీర్పు వుండాలి. ఏటేటా ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నిర్వహణ వంటి వాటిపై మోసపూరిత హామీలు ఇచ్చి నిరుద్యోగులను అధికార పార్టీ దారుణంగా మోసగించింది. మరోవైపు ప్రయివేటు రంగంలోనూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మృగ్యమయ్యాయి. నూతనంగా పరిశ్రమలు రాక, వున్నవి తరలిపోతుండటంతో ఉపాధి అవకాశాలు మరింత జటిలంగా మారాయి. అదే సమయంలో గంజాయి వంటి మాదకద్రవ్యాలు, నకిలీ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్న సంఘటనలు ప్రతిరోజూ వెలుగుచూస్తూనే వున్నాయి. పెట్రోలు, డీజిల్, విద్యుత్, ఆర్టీసీ బస్సు చార్జీలు, నిత్యావసరాల ధరలు ఇప్పటికే సామాన్యుడు మోయలేని స్థితికి చేరుకున్నాయి.

ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి మరీ దారుణంగా తయారయింది. గతంలో తమ న్యాయపరమైన హక్కులు, డిమాండ్ ల కోసం పోరాడిన ఉద్యోగులు, ఇప్పుడు వేతనాలు కోసం వినతి పత్రం ఇచ్చే దయనీయ స్థితిలో వున్నారు. ప్రభుత్వం తాజాగా ఏప్రిల్ 1 వ తేదీనే వేతనం ఇస్తామంటూ వారికి బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఏప్రిల్ 1,2 సెలవు దినాలు అయినప్పటికీ వారి వేతనాలు ఏ విధంగా జమ అవుతాయి? అన్న సందేహం కంటే మొత్తం మీద జీతాలు వస్తాయన్న చిన్న పాటి ఆశతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి. ఆ ఆశ ఆవిరి కాకముందే 13 వ తేదీన జరుగనున్న పట్టభద్రుల ఎన్నికలలో తమ పబ్బం గడుపుకోవచ్చనేది అధికార పార్టీ ఆరాటంగా కానవస్తోంది. ఈ విధంగా సమాజంలో నున్న ప్రతివర్గమూ ఏదో ఒక సమస్యతో సతమతం అవుతూనే వున్నది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఈ ఎన్నికలలో అధికార పార్టీ అరాచకాలకు అడ్డుకట్ట వేయటంతో పాటు గట్టి గుణపాఠం చెప్పాల్సిన అవసరముంది. టిడిపి అభ్యర్థుల ను గెలిపించడం ద్వారా రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగం పంచుకునే అవకాశం పట్టభద్రుల ముంగిట నిలిచి వుంది.

## చెత్త పన్నును ఉపసంహరించుకోవాలి: టిడిపి అధికార ప్రతినిధి రఫీ



"గతంలో తనప్రభుత్వం వేసిన చెత్తపన్నుని ప్రజలువిడిగా కట్టడంలేదన్న అక్కసుతోనే జగన్ ఆ పన్నుని ఇంటిపన్నుతో కలిపివసూలు చేయాలన్ననిర్ణయానికి వచ్చాడు. తాను అధికారంలోకి వచ్చినప్పటినుంచీ జగన్ 7సార్లు విద్యుత్ ఛార్జీలు, 3సార్లు ఆర్టీసీఛార్జీలు పెంచాడు. పెట్రోల్, డీజిల్ ధరలు దేశంలో ఎక్కడాలేని విధంగా ఏపీలో వసూలు చేస్తున్నాడని టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓ.టీ.ఎస్ పేరుతో, పాతఇళ్లకు రూ.10వేలు, రూ.15వేలు, రూ.20వేల భారంవేసి ప్రజల్ని దోచుకుం టున్నాడు. ఇంటివిస్తీర్ణాన్నిబట్టి ఇంటిపన్ను వసూలుచేయడమనే కొత్త దోపిడీకి జగన్ శ్రీకారం చుట్టాడు. ఇంటిపన్ను ఏటా15శాతం పెంచుకుంటూ పోతానని ఇప్పటికే చెప్పేశాడు. గతంలో రాచరికవ్యవస్థలో జుట్టుపై పన్నువేశారని చెబితే, విన్నవ్వుకున్నాం.. ఇప్పుడు జగన్ రెడ్డి రాష్ట్రప్రజలపై వేస్తున్న రకరకాల పన్నులు అంతకంటే విచిత్రంగా ఉంటున్నాయి. ఆదాయంలేక, ఉపాధికోల్పోయి ప్రజలు నానా అవస్థలు పడుతుంటే, జగన్ మాత్రం తనపన్ను లతో వారిని వేధిస్తున్నాడు. తాగునీటిపన్ను, చెత్తపన్ను, డ్రైనేజ్ పన్ను మరుగుదొడ్ల పన్ను లు ఇప్పటికే ప్రజలుకడుతున్నారు. అవికాకుండా, ఏప్రియల్ నుంచి చెత్తపన్నుని, ఆస్తిపన్నుతో కలిపి వసూలుచేయాలన్న నిర్ణయానికి వచ్చాడు. ఆస్తివిలువని బేరీజువేసి, అదనంగా 15శాతం పన్నుభారం పెంచబోతున్నాడు. ఇది ప్రజలకు పెనుభారంగా మారనుంది. చెత్తపన్ను వసూలును ప్రజలు నిలదీస్తున్నారన్న భయంతో, ఆస్తిపన్నులో కలిపి వసూలుచేయాలన్న నిర్ణయానికి జగన్ వచ్చాడు. ఎన్నికలముందు ఎలాంటి పన్నులు పెంచనన్నజగన్, ముఖ్యమంత్రి అయ్యాక రకరకాల పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తు న్నాడు. చెత్తపన్ను కట్టలేదని గతంలో ప్రభుత్వాధికారులు చెత్తను ఇళ్లముందు, దుకాణాల ముందు పోయడం, ఇళ్లకు తాళాలేయడం చేశారు. రాష్ట్ర రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావే ఒక సందర్భంలో చెత్తపన్నుకట్టకపోతే చెత్త ఇళ్ల ముందు పోయండి అన్నారు. చెత్తపన్ను కట్టలేదని కర్నూల్లో మున్సిపల్ అధికారులు దుకాణాలముందు చెత్తవేశారు. తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలో ఇంట్లో మనుషులు ఉండగానే ఇంటికి సీల్ వేశారు. చెత్తపన్ను కట్టలేదని నీటికొళాయిలకు తాళాలువేశారు. ఇలాంటి ఘటనలన్నీ జగన్ దారుణపాలనకు ఉదాహరణలు. పన్నులవసూలుతో నగరపాలకసంస్థల్ని, మున్సిపాలిటీలను బలోపేతం చేస్తామంటున్న జగన్ సర్కార్, ప్రజల్ని మాత్రం దారుణంగా దోచుకుంటోంది. జగన్ దృష్టిలో ప్రజలంటే పన్నులుకట్టే యంత్రాలుగా మారారు. రోడ్లపై చెత్తకనిపించినా ప్రజలదే తప్పంటూ వారిని వేధిస్తున్నారు. చెత్తతొలగించి, వీధులుశుభ్రంచేయాల్సిన బాధ్యత ప్రజలదా.. లేక మున్సిపల్ సిబ్బందిదా? ఏప్రియల్ నుంచి ఆస్తిపన్నుతో కలిపి వసూలు చేయాల నుకుం టున్న చెత్తపన్ను విధానాన్ని జగన్ ప్రభుత్వమే తక్షణమే ఉపసంహరించుకోవాలని టీడీపీ డిమాండ్ చేస్తోంది. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు 2014-19మధ్య ఎటు వంటి పన్నులు పెంచకుండా, ప్రజలపై భారంవేయకుండా ప్రభుత్వాన్ని నడిపారు. జగన్ , వైసీపీనేతల ఆదాయం 10రెట్లు పెరిగితే, ప్రజల ఆదాయం పాతాళంలోకి పడిపోయింది.చెత్తపన్నుని ఆస్తిపన్నుతోకలిపి వసూలు చేయాలన్న జగన్ నిర్ణయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో టీడీపీ కచ్చితంగా ఎండగట్టి తీరుతుంది." అని రఫీ స్పష్టం చేశారు. వైసీపీనేతల ఆదాయం 10రెట్లు పెరిగింది. ప్రజలఆదాయంమాత్రం అథ:పాతాళానికి పడిపోయింది. రాష్టం లో వైసీపీ నేతలు, కార్యకర్తల వద్ద తప్ప, సాధారణ ప్రజలవద్ద డబ్బులేదు. బతకడానికే నానా అగచాట్లుపడుతున్న ప్రజల్ని పన్నులపేరుతో జగన్ అతనిప్రభుత్వం మరింత పీడించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

# గెలుపు కోసం వైసిపి అడ్డదారులు

### నిమ్మల రామానాయుడు, బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం





పెద్దలసభ అయిన శాసనమండలిని గతంలో దారుణంగా అవమానించిన జగన్మోహన్ రెడ్డి, నేడు తనపార్టీ తరపున ఆసభకు పంపే అభ్యర్థుల్ని గెలిపించుకోవడానికి అడ్డదారులు, అక్రమ మార్గాలను ఎంచుకున్నాడని, ఫోర్జరీ సంతకాలు, ఫోర్జరీ స్టాంప్ లు, నకిలీవిద్యార్హతల ధృవపత్రాలతో పట్టభద్రుల ఓట్లలో పెద్దఎత్తున దొంగఓట్లను చేర్పించాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన పార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కల్తీమద్యం తయారీ, విక్రయదారుగా ఉన్న వ్యక్తితప్ప, పెద్దలసభకు పంపడానికి జగన్ కు మంచివాళ్లు ఎవరూ దొరకలేదా? "వైసీపీ తరుపున తూర్పు రాయలసీమ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటచేస్తున్న పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి మద్యం అక్రమ రవాణా, కల్తీ మద్యం తయారీ విక్రయాల కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. అతను ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నాడు. కల్తీమద్యంతో 11 మందిని పొట్టనపెట్టుకున్న వ్యక్తిని జగన్ పెద్దలసభకు పంపాలని నిర్ణయం తీసుకోవడం ని జంగా సిగ్గుచేటు. తాను బెయిల్ పై బయటకువచ్చి ముఖ్యమంత్రి కాగా లేనిది, మద్యం అమ్ముకునే శ్యామ్ ప్రసాద్ రెడ్డి మండలిసభ్యుడు అయితే వచ్చేనష్టం ఏమిటని ముఖ్యమంత్రి ఆలోచించినట్టున్నాడు. శ్యామ్ ప్రసాద్ రెడ్డి మద్యంతయారీ, విక్రయం కేసుల్లో ఏ3గా ఉన్నాడు. అతనిఇల్లు, పొలాలవద్దే గతంలో అక్రమమద్యం లభించింది. శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కేవలం 10, 8రూపాయలకే కల్తీమద్యం విక్రయాలు జరిపేవాడని అక్కడివారే చెబుతున్నారు. అత నిపై ఐపీసీ 420, 487, 120 (బి) సెక్షన్లకింద కేసులు నమోదయ్యాయి. అలానే ఎక్సైజ్ యాక్ట్ 34, 37కి సంబంధిం చిన కేసులుకూడా శ్యామ్ ప్రసాదరెడ్డిపై ఉన్నాయి. అలాంటివారి ని గెలిపిస్తే, జగన్ ను ముఖ్యమంత్రిని చేయడం ద్వారా జరిగిననష్టంకంటే ఎక్కువ నష్టం రా ష్ట్రానికి జరుగుతుంది. రాష్ట్ర భవిష్యత్ వినాశనానికే జగన్ తప్పుడువ్యక్తుల్ని గౌరవసభకు పం పాలని నిర్ణయించుకున్నాడు. పట్టభద్రుల సమస్యలపై అవగాహనఉన్న కంచర్ల శ్రీకాంత్ ని కాదని, కల్తీమద్యం తయారీ, విక్రయదారైన శ్యామ్ ప్రసాద్ రెడ్డిని గెలిపిస్తే ఏంజరుగుతుందో విజ్ఞులైన పట్టభద్రఓటర్లు ఆలోచించాలి. శ్యామ్ ప్రసాద్ రెడ్డి విక్రయించే కల్తీమద్యం తాగి, చాలామంది ప్రాణాలుకోల్పోయారని, అనేక మంది కాళ్లుచేతులు చచ్చుబడి మంచాలకే పరిమితమయ్యారని మద్యాన్ని పరీక్షించిన ల్యా బ్ లు ఇచ్చిన నివేదికల్లో స్పష్టంచేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలు, ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానా లపై కేంద్రఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేయబోతున్నాం : టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు అధికారపిచ్చితో పాలనచేస్తున్న జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం అడుగడుగునా అపహాస్యం పాలవుతోంది. గతంలోతిరుపతి ఎంపీ ఉపఎన్నికలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇతరులు పక్క జిల్లాల నుంచి దొంగఓటర్లను తీసుకొచ్చి, దగ్గరుండి దొంగఓట్లు వేయించారు. ఆనాడు జరిగిన ప్రజాస్వామ్యహననాన్ని చూసి రాష్ట్రప్రజలంతా ముక్కున వేలేసుకు న్నారు. ఇప్పుడు దానికి పదింతలు దొంగఓట్లను నమ్ముకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని జగన్మోహన్ రెడ్డి, అతని బృందం పనిచేస్తోంది. అధికారకాంక్షతో రగిలిపోతున్న జగన్, ధనం, అధికారంసాయంతో దొంగఓట్లతోనే అన్ని ఎన్నికల్లో గెలవాలని చూస్తు న్నాడు. పట్టభద్ర ఎన్ని కల కోసం వైసీపీ విచ్చలవిడిగా దొంగ ఓట్లను తయారు చేసింది. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో ఇంటిలో 10, 12, 20, 38 మంది పట్టభద్రులు ఉన్నట్లు అధికారులు ఓట్లునమోదు చేశారు. తప్పుడు చిరునామాలతో, తప్పుడు ధృవీకరణ పత్రాలు, భారీస్థాయిలో దొంగఓట్లు నమోదు చేశారు. 5, 7, 10వ తరగతి చదివినవారిని పట్టభద్రులుగా నిర్ధారించి ఓటర్లుగా చేర్చారు. స్థానిక ఎన్నికల్లో ఇంటర్ విద్యార్హతతో కార్పొరేటర్లుగా పోటీచేసిన వైసీపీఅభ్యర్థులు, ఎమ్మెల్సీ ఎన్నికలనాటికి గ్రాడ్యుయేట్లు అవ్వడం.. జగన్ ప్రభుత్వంలోనే సాధ్యం. అధికారపార్టీ అండతో భారీస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా నమోదైన దొంగఓట్ల వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు ఆధారాలతో సహా ఫిర్యాదుచేసినా చర్యలులేవని అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రూ.500 కోట్లు పంపిణీ !

### - టీడిపి నేత ఎన్ బి సుధాకర్ రెడ్డి ఆరోపణ



రాష్ట్రంలో సోమవారం ఎన్నికలు జరిగే ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో వైకాపా అభ్యర్థులు 500 కోట్లు ఖర్చు చేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. తూర్పు, పశ్చిమ రాయల సీమ నియోజక వర్గాలలో రెండు పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయుల స్థానాలకు, ఉత్తరాంధ్రలో ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. మూడు పట్టభద్రుల నియోజక వర్గాలలో 9.5 లక్షలు, రెండు ఉపాధ్యాయ నియోజక వర్గాలలో 50 వేలు కలిపి పది లక్షల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వైకాపా నాయకులు ఒక్కో ఓటుకు ఐదు వేల రూపాయల చొప్పున ఇస్తున్నారని ఆయన ఆరోపణ చేశారు. దీనికోసం ఒక్కో పట్టభద్రుల అభ్యర్థి 150 కోట్లు, ఒక్కో ఉపాధ్యాయ అభ్యర్థి 25 కోట్లు కలిపి 500 కోట్లు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. ఇంత దారుణం ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 10వ తేదీకు ముందే ఉపాధ్యాయులకు గిఫ్ట్ బాక్సుల్లో డబ్బు పంచారని చెప్పారు. శుక్రవారం నుంచి పట్టభద్రులకు డబ్బు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. విశాఖపట్నంలో ఐదు వేల రూపాయలతో పాటు వెయ్యి రూపాయల విలువ చేసే వెండి బిస్కెట్లు కూడా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం చిత్రీకరించిన వీడియో వైరల్ అయ్యిందని చెప్పారు. తాడిపత్రి మునిసిపాలిటీలో ఓటర్లకు ఆన్లైన్లో పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కొన్ని చోట్ల వైకాపా నాయకులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపుతున్నారని తెలిపారు. ఇవన్నీ అధికారులకు తెలిసినా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మొత్తం ఓటర్లలో 30 శాతం బోగస్ ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల రోజు అక్రమ మార్గాల ద్వారా ఓట్లు వేసుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

> పట్టభద్రులను ఓటు అడిగే హక్కు వైసిపికి లేదు. ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే పట్టభద్రులు, ఉద్యోగులందరూ టిడిపి బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.
>
> - గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే



## రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన వైసిపి : మాజీ మంత్రి కోండ్రు మురళి



వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చెయ్యడమే కాకుండా విదేశీ విద్యను ప్రోత్సహించలేక పోయారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇంచార్జి కోండ్రు మురళీ మోహన్ అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాట సమర్థుడు, ఎందరో పట్టభద్రుల విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చింది సమస్యల పట్ల అవగాహన కలిగిన డాక్టర్. వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మురళీమోహన్ అన్నారు.రాజాం మండల పరిధిలోని వివిధ ప్రైవేట్, ప్రభుత్వ స్కూల్‌లో పర్యటించి గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉద్యోగులను కలిసి టిడిపి బలపరచిన అభ్యర్థిని గెలిపించాలని కోండ్రు కోరారు. రాష్ట్రంలో కోటిన్నర నిరుద్యోగ యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టి రాష్ట్రాన్ని అంధకారం లోకి నెట్టారన్నారు. విద్యావంతులు విజ్ఞులు అయిన ఉత్తరాంధ్రా గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉద్యోగులు ఉత్తరాంధ్రా హక్కులను సాధించుకోవడానికి నిరుద్యోగులకోసం పోరాడే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడచిరంజీవి రావుని గెలుపించుకోవాలన్నారు.

## విద్యావంతులందరూ కలిసి వైసిపిని ఓడిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు : మాలేపాటి



ఈనెల 13వ తేదీ జరిగే తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టీడిపి అభ్యర్థిగా పోటీలో ఉన్న కంచర్ల శ్రీకాంత్ ను భారీ మెజార్టీతో గెలిపించి వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ మరియు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఇన్చార్జిలు మరియు ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి సుబ్బానాయుడు ఎన్నికల దిశా నిర్దేశం చేశారు. అనంతరం బూత్ ఇంచార్జ్ లకు మరియు బూత్ ఏజెంట్లుగా వ్యవహరించే వారికి తగు సలహాలు సూచనలు అందించారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మన్నవ మోహనకృష్ణ ప్రచారం



ఈ నెల 13న జరిగబోయే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కొండపి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు మన్నవ మోహనకృష్ణ కోరారు. తమ గెలుపుపై నమ్మకం లేక వైసీపీ నాయకులు ఈ ఎన్నికల్లో అనేక అడ్డదారులు తొక్కుతున్నారని వెంటనే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో కొండపి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ కొండపి నియోజకవర్గ పరిశీలకుడిగా తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నియోజకవర్గంలో అన్ని మండలల్లో పర్యటించి (కొండపి, సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి, పొన్నలూరు, మర్రిపూడి) టీడీపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయడం జరిగిందన్నారు. కంచర్ల శ్రీకాంత్ విజయం వైసీపీ పతనానికి నాంది కావాలని ఆకాంక్షించారు. టీడీపీ ప్రభుత్వంలో 6 లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇస్తే జగన్‌రెడ్డి ప్రభుత్వంలో రాగానే ఆ పథకాన్ని రద్దు చేయడమే కాకుండా యువత భవిష్యత్‌ని చిత్తు చేస్తూ రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేశారని మండిపడ్డారు.

## మీ పవిత్రమైన ఓటు వేసి భూమిరెడ్డి గెలిపించండి : కర్నాటి



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మద్దతుగా కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి ఆదేశానుసారము పెండ్లిమర్రి మండలం ఎల్లటూరు గ్రామపంచాయతీ యూనిట్ ఇన్చార్జి కర్నాటి చంద్రబాబు రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పట్టబద్రుల ఓటును మీ పవిత్రమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి సాంబశివారెడ్డి శివారెడ్డి పరమేశు మండలపార్టీ అధ్యక్షులు గంగి రెడ్డి ప్రధాన కార్యదర్శి అన్నమయ్యతిరిగి రెడ్డి,గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థుల గెలుపే రాష్ట్రాభివృద్ధికి మలుపు



గ్రీన్ ఫీల్డ్ బైపాస్ రోడ్డులో ఓటర్లను కలుసుకొని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు అనకాపల్లి పార్లమెంట్ అధికార ప్రతినిధి కడీమిశెట్టి నరసింగరావు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం, బైపాస్ రోడ్డు వివిధ అపార్ట్మెంట్లో నివసిస్తున్న ఉపాధ్యాయులను, ఉద్యోగులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు సింగ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నిరుద్యోగ యువకులను నాలుగు సంవత్సరాలుగా మోసం చేస్తూనే ఉన్నారని గత సంవత్సరం ప్రకటించిన 10,146 నేటికీ భర్తీ చేయలేదని ఇంకా 7 లక్షల ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులకు భ్రమలు కలిగిస్తున్నారని ఉద్యోగ ఉపాధ్యాయులకు 3000 కోట్లు నిధులు మంజూరు చేస్తామని ఆశలు కల్పించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందాలని జగన్ రెడ్డి ప్రభుత్వం మాయలు చేస్తుందని ఈ ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చిరంజీవి రావు బ్యాలెట్ పత్రంలో సీరియల్ సంఖ్య 2 కు ఎదురుగా 1 సంఖ్య వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు దనాల విష్ణు చౌదరి బుద్ధ కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి గెలుపుకు కృషి చేద్దాం : శ్యాంబాబు



టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పత్తికొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాంబాబు టిడిపి ఉద్యోగ సంఘాలు, అనుబంధ సంఘాలు నాయకులు మొదటి ప్రాధాన్యత ఓటు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేసి వేయించాలని కోరారు. అదే విధంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ , రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి రామచంద్రయ్య ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, రెండో ప్రాధాన్యత టిడిపి బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు పెట్టుబడి దారులు భయంతో. పక్క రాష్ట్రాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. నిరుద్యోగులను పట్టించుకోని ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం.

– వేగుళ్ళ జోగేశ్వరరావు ,ఎమ్మెల్యే

# టిఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత ఆధ్వర్యంలో భూమిరెడ్డిని గెలిపించాలని ప్రచారం



పరిటాల శ్రీరామ్ ఆదేశాలమేరకు టిఎన్ఎస్ఎఫ్ తెలుగుయువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరడమైనది. వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి. నిరుద్యోగ యువత ఒక్కసారి ఆలోచించండి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నపుడు యువతకు.ఉద్యోగస్తులకు. అధికారం వచ్చిన వెంటనే ప్రతి జనవరిలో ఇస్తానన్న జాబ్ క్యాలెండరుఏమైంది. సిపియస్ రద్దు ఏమైంది . మెగా డిఎస్సి ఏమైంది. నిరుద్యోగులకు ఉపాధి నిరుద్యోగభృతి ఎక్కడ ఇవన్నీ గుర్తు పెట్టుకొని కదలి రండి. ఈ అన్యాయనికి మీ ఓటుతో సమాధానం చెప్పండి. ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిఎన్ఎస్ఎఫ్ తెలుగుయువత ఆధ్వర్యంలో కోరడమైనది. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ ఇర్షాద్. తెలుగుయువత తిరుమలేషు. టిఎన్ఎస్ఎఫ్ రురల్ అశోక్.బొగ్గు వినోద్ టిఎన్ఎస్ఎఫ్ హరి .చిన్నూరు నారాయణ స్వామి.నాగరాజు.బిల్లే రామకృష్ణ.తారాకారంపురం వినోద్.రమేష్ ముత్యాలు వెంకీ పాల్గొనడం జరిగింది.

# చిలమత్తూరులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారంలో భాగంగా చిలమత్తూరు పట్టణంలోని బసవరాజు వీధి. పోలిస్ స్టేషనరోడ్. కెనర్ బ్యాంకు వీధి. మరవకొత్తపల్లి లో గ్రాజియేట్స్‌ని కలిసి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా తెదేపా శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ నంబీశప్ప.కోడూరు గంగాధర్. అశ్వర్థప్ప. శ్రీనివాసులు. చంద్రారెడ్డి. గంగాధర్. సరేంద్ర. వీరాపురం గంగప్ప.తుమ్మలకుంట. గొల్లపల్లి శ్రీనివాసరెడ్డి.ఆదినారాయణప్ప.కొత్తచమాలపల్లి రామప్ప. రాజశేఖర్. బ్రహ్మానందరెడ్డి. భాస్కర్.పాతచమాలపల్లి ఆదినారాయణప్ప. ఎస్.బి.కె ఫ్యాన్స్ మూర్తి. మైనార్టీ రఫీక్. అల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం : గోవర్ధన్ రెడ్డి



ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కడప నగరం యర్ర ముక్కపల్లి లోని 23 వ బూత్ నందు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులను నిట్ట నిలువునా మోసం చేశారు. ప్రతిఏటా జాబ్ క్యాలండర్ అని చెప్పి ఇంతవరకు అమలు చెయ్యలేదు. కావున ప్రతి ఒక్కరూ మీ ఓటును పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కడప పార్ల మెంట్ అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి. ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు పోతు గంటిపీరయ్య. గణపతి. సుబ్బారా యుడు. వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేధావులు, పట్టభద్రులు భూమిరెడ్డికి ప్రథమ ఓటు వేయండి : బాబా ఫక్రుద్దీన్ వలి



పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో టీడీపీ అభ్యర్థి భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని పట్టభద్రుల ఓటర్లకు అనంతపురం జిల్లా టిడిపి మైనార్టీ కమిటీ అధి కార ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి కోరారు.బుక్కరాయసముద్రం మండలం. జన చైతన్య నగర్ యందు బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ చంద్రబాబు నిరుద్యోగ భృతి ఇచ్చి, ఆర్థిక భరో సా ఇచ్చారు. ముఖ్యం గా చంద్రబాబు కీయా పరిశ్ర మ ఏర్పాటు చేయించి. ఉ మ్మడి అనం తపురం జిల్లా లోని ప్రత్యక్ష ంగా. పరోక్షం గా కలిపి దాదాపు 50 వేల మంది నిరుద్యోగులకు ఉపా ధి కల్పించి. చంద్రబాబు ఘనత సాధించార ని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం కృషి చేసేది కేవలం టిడిపి ప్రభుత్వ మేనని బాబా ఫక్రుద్దీన్ వలి తెలిపారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా. నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## హిందూపురంలో బాలకృష్ణ ఆదేశాలతో ఎన్నికల ప్రచారం



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డీ రాంగోపాల్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించాలని హిందూపురం. పెనుకొండ నియోజకవర్గాల ఆబ్జర్వర్ పి.జి.నరసింహులు యాదవ్. హిందూపురం పట్టణం.సడ్లపల్లి 13.14వ వర్డులో బోయ పేటలో ఓటరు ఇంటిటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు, హిందూపురం ఎమ్మెల్సీ ఎలక్షన్ అబ్జర్వర్ గొర్రెల శ్రీధర్. హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మి నారాయణ. టిడిపి నాయకులు నాగరాజ్. కౌన్సిలర్లు.అశ్వతప్ప, లింగారెడ్డి.మహిళా నాయకురాలు విజయలక్ష్మి. క్లస్టర్ ఇంఛార్జి ఇందాద్. నాయకులు. కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం పాతర్లపల్లి లో ఎమ్మెల్సీ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న పెనుకొండ నియోజకవర్గం కమిటీల అధ్యక్షులు చిన్నప్పయ్య .జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు ,రొద్దం మండల కన్వీనర్ నరహరి ,చంద్రన్న ,రామలింగప్ప ,లీలావతమ్మ ముత్యాలు ,మురళి , రామకృష్ణ, చంద్రశేఖ ర్ నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యధిక మెజారిటీతో భూమిరెడ్డిని గెలిపిద్దాం



శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బి కే పార్థసారథి ఆదేశాల మేరకు పెనుకొండ నగర పంచాయతీ, పెనుకొండ పట్టణం 20 వ వార్డు మంగాపురం, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, బ్రి లియన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లలో పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచినటువంటి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో బి.కె పార్థసారథి కుమారుడు సాయి కళ్యాణ్, పట్టణ అధ్యక్షుడు రవిశంకర్,20 వ వార్డు ఇంచార్జ్ నారాయణ నాయక్, మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మ . పట్టణ ఎస్టీ సెల్ కార్యదర్శి, రామచంద్రనాయక్.క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంద్రూస్, యూనిట్ ఇన్చార్జి చంద్రమౌళి (నాని).మాజీ ఎంపీటీసీ రమణమ్మ. పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు గొల్ల శంకర్. ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్. కార్యదర్శి అక్కులప్ప, కొండాపురం శరత్. తిమ్మాపురం రబ్బాని. సి ఫారం మురళి. శెట్టిపల్లి వెంకటేష్, మహదేవ్ పల్లి సుధాకర్.వెంకటేష్ నాయక్, బలిజ అశ్వర్థనారాయణ, భరత్ కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



విభజించు పాలించు అన్న చందంగా జగన్ వ్యవహరిస్తున్నారు.
ఆయన మార్గంలోనే ఎమ్మెల్యేలు కూడా అరాచకాలు సృష్టిస్తున్నారు.
ప్రజా సంపదను దోచుకుంటున్నారు.

– ఆలపాటి రాజేంద్రప్రసాద్

## భూమిరెడ్డి గెలుపుకై బెంగళూరులో పట్టభద్రుల సమావేశం





బెంగళూరు మహానగరంలో నాగసంద్ర కార్యాలయంలో మడకశిర నుండి బెంగళూరులో ఉన్నటువంటి పశ్చిమ రాయలసీమ పట్టభద్రులను ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొని ఈ నెల 13వ తేదీ జరగబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీచేస్తున్న టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మడకశిర బెంగళూరు ఫోరమ్ టీడీపీ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గుండుమల తిప్పేస్వామి, బెంగళూరు మహానగర దాసరహళ్లి ఎమ్మెల్యే మంజునాథ్, రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు కటకము శెట్టి ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి. ఈ కార్యక్రమంలో మడకశిర బెంగళూరు టీడీపీ ఫోరమ్ యువకులు, మండల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ లు,సర్పంచ్ లు,మాజీ ఎంపీపీ లు,మాజీ ఎంపీటీసీలు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్ అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## భూమిరెడ్డిని గెలిపించాలని ధర్మవరంలో ఎన్నికల ప్రచారం



ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో గల 18, 19, 20, 24, 25 వార్డ్ ల క్లస్టర్ ఇన్చార్జ్ పరిసే సుధాకర్ మారుతి హొటల్ స్వామి, యూనిట్ ఇంఛార్జి తోగట అనిల్ చారుగుండ్ల గంగాధర్ ఐటీడీపి ధర్మవరం టౌన్ అధ్యక్షుడు చెలిమి శివరాం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార నిమిత్తం తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారికి మద్దతుగా 49 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించ వలసిందిగా అభ్యర్థించడం జరిగింది.

## భూమిరెడ్డిని గెలిపించాలని పెనుకొండలో ఎన్నికల ప్రచారం



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం,పాలసముద్రం పంచాయితీ పొప్పనపల్లి తండా లోని పట్టభద్రులను ఓట్ల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేయాలని కోరుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జి బికే పార్థసారథి గారి ఆదేశాలతో గోరంట్ల మండల 10 వ క్లస్టర్ ఇంచార్జ్ బి.ఏ.మనోహర్,బెల్లాల్ చెర్వు మారుతి,వెంకటరమణ, అంజినేయులు,నారాయనప్ప, శ్రీనివాసులు నాయక్,పరమేష్ నాయక్,బాబునాయక్, శంకర్ నాయక్, రవి నాయక్,శ్రీనివాసులు నాయక్,వినోద్ నాయక్ తదిరులు పాల్గొన్నారు



ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సాయిబాబా కొట్టాల్ లో తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు (1) వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్న ఖాదరవల్లి, మహబూబ్ బాషా, మస్తాన్ గౌస్



ఒంగోలు 43వ డివిజన్ నందు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కి ఓటు వేయాలని ఇంటింట ప్రచారంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వరరావు, ఇన్చార్జి విష్ణు ఐ టి డి పి డివిజన్ ఇంచార్జి తోక బ్రహ్మయ్య భూత్ అధ్యక్షులు పొన్నగంటి అంకమ్మ నాయుడు తదితరులు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో త్రిపురాంతకం మండల క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన యర్రగొండ పాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పేర్ల పార్థసారథి రెడ్డి .



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చిలమతూర్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది.



సింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి సూచన మేరకు నార్పల మండల కేంద్రం పవర్ ఆఫీస్ కొత్త బస్టాండ్ ఏరియాలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన కన్వీనర్ ఎర్రినాగప్ప, క్లస్టర్ ఇంచార్జ్ లక్ష్మీ నారాయణ,చక్రవర్తి, గోవర్ధన్, రఫీ,కుల్లాయప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు .



కదిరి రూరల్ మండలం కె. బ్రాహ్మణపల్లి పంచాయతి లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రూరల్ మండల కన్వీనర్ చెన్నకేశవులు, జిల్లా ఉపాధ్యక్షులు మోపురిసెట్ట చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జీ హరికృష్ణ, నరసింహ రెడ్డి, చెన్నప్పా, చిన్నా నాయుడు, ప్రసాద్, మదు నాయక్, సురేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రభుత్వం తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే టిడిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. గత టీడీపీ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు తప్ప వైసీపీ నిరూపించింది శూన్యం. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.
- ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

## జగన్ పాలన కరోనా కంటే ప్రమాదకరం: టిడిపి నాయకులు



నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నారాయణ మెడికల్ కళాశాల నందు సంస్థ లో పని చేస్తున్న పట్టభద్రుల ఓటర్లతో విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ మీరం దరూ రాష్ట్రం లో భాగమని, రాష్ట్రం ఏం అయితే మనకేం అన్న భావన ఉండకూడ దని, రాష్ట్ర భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని, బాధ్యత గా వ్యవహరించాలని అన్నారు. విభజించు పాలన అన్న చందం గా జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, అమ్మ ఒడి పేరుతో ఒకే ఇంట్లోని ఇద్దరు పిల్లల్ని విడగొడుతున్నారని అన్నారు. మద్యం దుకా ణాల ద్వారా 40 వేల కోట్ల రూపాయలు వ్యాపారం జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం కళ్లు మూసుకుని చూస్తుందని, అన్నారు. యధా రాజా తథా ప్రజా అన్న చందంగా స్థానిక ఎమ్మెల్యేలు కూడా జగన్ మోహన్ రెడ్డి బాటలో అరాచకాలు సృష్టి స్తున్నారని, ప్రజా సంపదలు దోచుకుంటు న్నారని అన్నారు.

ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలన కరోనా వైరస్ కంటే అత్యంత ప్రమాదకర మైనదని, దీన్ని నియంత్రించ కపోతే, రాష్ట్రా నికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. మనందరం కలిసి మెలిసి పని చేస్తేనే దానిని నియంత్రించగలమని, ఎమ్మెల్సి ఎన్నికల్లో టీడీపి అభ్యర్థిని గెలిపించి 2024 లో జరిగే ఎన్నికల్లో టీడీపీ గెలుపు కు రెఫరెండంగా మార్చాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గెలిచినంత మాత్రాన జగన్ మోహన్ రెడ్డి గద్దె దిగడని, కానీ, తప్పు చేస్తే ప్రజలు బుద్ధి చెప్తారన్న విషయం వారికి అర్థం కావాలని, గుణపాఠం కావాలని తెలిపారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## గ్రాడ్యుయేట్‌లను ఓట్లు అభ్యర్థిస్తున్న ఆదినారాయణ



శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఆర్టీసీ బస్టాండ్, వివిధ ప్రైవేట్ కార్యాలయాలు నందు ఉద్యోగస్తులని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఓటును అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటుని భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేసి,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో టిడిపి విజయానికి ఇక్కడి నుంచే నాంది పలకాలని సూచించారు.

టిడిపి ఎప్పుడూ రాష్ట్ర అభివృద్ధిని, యువత, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పని చేస్తుందని ప్రజల అన్ని విషయాలు గమనిస్తున్నారని,ఈ సారి రాంగోపాల్ రెడ్డికి ఓటువేసి గెలిపించి,వైకాపా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఉద్యోగస్తులకు తెలియజేశారు.

## నిరుద్యోగులను మోసగించిన జగన్



నిరుద్యోగులను మోసగించిన జగన్ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ఇస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆ ఊసే ఎత్తక పోవడం నిరుద్యోగులను మోసగించ డమేనని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రసాద్ అన్నారు. అవనిగడ్డ లో డీఎస్సి కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు మండలి బుద్ధప్రసాద్ ని కలిసి తమ గోడు విన్నవించుకున్నారు. డీఎస్సీ ఇస్తారని నమ్మకంతో రాష్ట్రం నలుమూలల నుండి కోచింగ్ కు వచ్చామని, డీఎస్సీ ఇస్తారో ఇవ్వరో ప్రభుత్వం తేల్చి చెప్పకపోవడంతో అయోమయంలో ఉన్నామని వారు వాపోయారు. మాట తప్పని మడమ తిప్పనని చెప్పుకునే ముఖ్యమంత్రి డీఎస్సీ విషయంలో మాట తప్పారని, బుద్ధప్రసాద్ విమర్శించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే డీఎస్సీ ప్రకటించి, పాదయాత్ర సమయంలో తాను ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని బుద్ధప్రసాద్ అన్నారు. ఉపాధ్యాయులపై కక్షగట్టి వ్యవహరిస్తూ విద్యారంగాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారని ఆయన ప్రశ్నించారు. డీఎస్సీ కోసం ఆరు లక్షల 50 వేల మంది ఎదురుచూస్తున్నారని, వారి వయోపరిమితి కూడా దాటి పోతుందని వారు బాధపడు తున్నారని బుద్ధప్రసాద్ అన్నారు. శాసనసభ సమావేశంలోనైనా డీఎస్సీ ప్రకటన చేయాలని బుద్ధ ప్రసాద్ కోరారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు : శ్రీనివాసులురెడ్డి



రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి కోరారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ లకు డబ్బులు పంచుతున్నా రని, రాయల సీమ ప్రాంతాని కి అనేక హామీలు ఇచ్చి, జగన్ మరిచి పోయారని ఆయన అన్నా రు. 2019 లో కడప ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన చేసి, ఇప్పటివరకు ఉక్కు పరిశ్రమ ఊసే లేదన్నారు. రాయలసీమ ద్రోహులు ఎవరో ప్రజలకు తెలుసని, టీడీపీ వల్లే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో చరిత్రాత్మక తీర్పు ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పీ కలెక్టర్ ను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాం తంగా జరపాలని కొరనున్నామని, ప్రజలు టీడీపీ వైపు ఉన్నారని ఆయన అన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం టిడిపిని గెలిపించండి: నూకసాని



ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, దుర్మార్గపు, అవినీతి, దౌర్జన్య వైసీపీ ని ఓడించాలని, కంచర్ల శ్రీకాంత్, ఎల్.సి రమణారెడ్డి లను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఎమ్మెల్సీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాబాయ్ వైయస్ వివేకానంద రెడ్డి హత్య అంశం నుంచి ప్రజల దృష్టి మరలచడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సంస్థపై అవినీతి ఆరోపణలు చేస్తూ అక్రమ అరెస్టులకు తెరలేపారని నూకసాని విమర్శించారు. ప్రజల అన్ని విషయాలు గమనిస్తున్నారని వైసీపీ ప్రభుత్వానికి తగురీతిలో బుద్ధి చెప్తారని నూకసాని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అక్రమాలకు తెరలేపిందని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని విమర్శించారు. తాము గెలవలేమని తెలిసి దొంగఓట్లు చేర్పించుకున్నారని విమర్శించారు. గడచిన నాలుగు సంవత్సరాలుగా ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, మెగా డీఎస్సీ జాడే లేదు, ఉద్యోగస్తులకు నెలనెల జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదు. డి.ఏ బకాయిలు చెల్లించలేదు, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని నూకసాని పిలుపునిచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ పెట్రోల్, డీజిల్ పై వేస్తున్న అసాధారణ పన్నుల వలనే నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం.

\- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# ఏపీలో పోలీస్ శాఖ నిర్వీర్యం: అనిత

ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు శాఖ నిర్వీర్యం అయిపోయిందని తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. జీవీఎంసీ జోన్ టు పరిధిలోని 8వ వార్డు దిశ పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్‌లో శనివారం వంగలపూడి అనిత వైసీపీ సోషల్ మీడియా పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా.. వంగలపూడి అనిత మాట్లాడుతూ.. పీలేరు నియోజకవర్గంలో మహిళ దినోత్సవం రోజు నేను మాట్లాడిన విషయాన్ని మార్ఫింగ్ చేశారు. వాళ్ళు నా ఆడియో మార్ఫిగ్ చేసి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. దాన్ని ఆధారంగా చేసుకుని అచ్చెన్నాయుడు ద్వారా లెటర్ కూడా పంపించినట్లు ఫేక్ లెటర్‌ను కూడా నాకు పంపించారన్నారు.



ఇదే కాకుండా నేను ఎడ్మినట్టు కూడా ఒక ఫోటోను రిలీజ్ చేశారు. రకరకాలుగా తప్పుడు ప్రచారాలు చేశారు. ప్రముఖ ఛానెల్ లో కూడా ఎడిట్ చేసి టెలికాస్ట్ చేశారు. ఇదే విషయమై పాయకరావుపేట లో కేసు నమోదు చేశామని వెళ్తే అక్కడ ఎస్ఐ కోర్టులో తేల్చుకోండి అని చెప్పారన్నారు. పోలీస్ రిపోర్ట్ కూడా తీసుకోకపోవటం దుర్మార్గమన్నారు. దళిత మహిళా పై చేసిన ట్రోలింగ్ చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. సైబర్ క్రైమ్ పోలీసులు కూడా ఇవి మాకు సంబంధం లేదు అని అంటున్నారు.

ఏపీలో పోలీస్ శాఖ నిర్వీర్యం అయిపోయింది. దిశ చట్టం లేకుండా దిశ పోలీస్ స్టేషన్ పెట్టి ఎవర్ని మోసం చేస్తున్నారని ప్రశ్నించారు.

మా నియోజకవర్గంలో ఈ ప్రభుత్వంపై వీడియోస్ క్రింద పెట్టిన కామెంట్స్‌కు యువకుడిని తీసుకుని వెళ్లి ఒకరోజు మొత్తం స్టేషన్‌లో కూర్చోబెట్టారు. భార్గవ్ మీద అట్రాసిటీ కేసు నమోదు చేయమని చెప్పాను కనీసం కేసు కూడా నమోదు చేయుటానికి ఎందుకు భయపడుతున్నారు. దీనిపై నేను న్యాయ పోరాటం చేస్తానని ఆమె అన్నారు.

## తలారి మస్తానప్ప నియామకం



టిడిపి వాల్మీకి సాధికార సమితి పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా గుంతకల్లు పట్టణానికి చెందిన తలారి మస్తానప్పని నియమించారు. ఈ మేరకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు నుంచి తలారి మస్తానప్ప నియామక ఉత్తర్వులను అందుకున్నారు. తనను ఎంపిక చేసిన అధిష్టానానికి, పదవి రావడానికి కృషి చేసిన కాలువ శ్రీనివాసులు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడుకు మస్తానప్ప ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

## పార్టీ నాయకుడిని పరామర్శించిన చదలవాడ



నరసరావుపేట పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ నాయకులు సూరిని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చదలవాడ అరవింద బాబు శనివారం పరామర్శించారు. వైద్యపరంగా అన్ని విధాల అండగా ఉంటానని త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని చదలవాడ ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాడక ప్రసాద్, కొర్నేపాటి సంజీవ్ రావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి: టిడిపి



ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి కార్యాలయంలో గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి మరియు గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ దారు నాయక్ శనివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరికి ఓటు వేసి ఓటర్లు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. జగన్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అబద్ధాలు చెప్పి ఒక్క ఛాన్స్ అనే పేరుతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఉద్యోగులను టీచర్లను సీఎం జగన్ వేధింపులకు గురి చేస్తున్నారని సంజీవిని వంటి ప్రత్యేక హెూదా తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ప్రగల్బాలు పలికాడని అన్నారు. ప్రజలు ఎవరు ప్రస్తుతం సీఎం జగన్ పాలనపై సంతృప్తిగా లేరని అన్నారు. ఎమ్మెల్సీ ఓటర్లందరూ టిడిపి అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## టిడిపి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి



సంఘసంస్కర్త, రచయిత్రి, ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే వర్ధంతిని ప్రొద్దుటూరు స్థానిక శివాలయం వీధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే సమాజానికి, దేశానికి అందించిన సేవలు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా మహిళలకు ఆదర్శంగా నిలిచారని ఆమె సేవలను వారు స్మరించుకొన్నారు.

కార్యక్రమంలో టీడీపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి. సత్యసాయి సుబ్బరాజు, టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి సిద్ధయ్య రాష్ట్ర దేవాంగ సాధికారిక కమిటీ కార్యదర్శి అంపావతిన సుబ్బు, పట్టణ నందమూరి యువ సేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు

శాసనమండలిని రద్దు కోరుతూ కేంద్రానికి ప్రతిపాదనలను పంపిన ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని, జగన్ నుండి రాష్ట్రాన్ని కాపాడాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పాలని టిడిపి నేతలు కోరారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో పట్టభద్రులను టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, బనవాసి ఆదినారాయణ రెడ్డి , కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఆఫ్గన్ వలి బాషా తదితరులు న్యాయవాదులు కలిశారు.

# సంపాదకీయం



## రాబడి బాగనే ఉన్నా, అభివృద్ధి ఏది?

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు, అందు వల్ల అభివృద్ధి పనులు ఆగిపోయాయి. ఉద్యోగులకు జీతాలు కూడా సరైన సమయంలో ప్రభుత్వం చెల్లించలేకపోతున్నది. పనులు చేసిన కాంట్రాక్టులు బిల్లు చెల్లించే ఊసే ఎత్తడం లేదు. ఇతర బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సంబంధించిన నిధులను కూడా మళ్లించి నవరత్నాల కోసం వెచ్చిస్తున్నారు. ఇది అందరూ అనుకునే మాట కానీ ఆదాయ గణాంకాలు గమనిస్తే ఇదంతా నిజం కాదని తెలుస్తోంది. మరి ఆదాయం బాగానే ఉన్నప్పుడు ప్రభుత్వంలో ప్రభుత్వం అప్పులు చేయడం ఎందుకు. ఆ ఆదాయం అంతా ఎటు పోతున్నదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న గానే వుంది.రాబడి బాగానే ఉండి అప్పులు కూడా చేస్తున్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి జాడలు కనిపించాలి. కదా, అది కనిపించటమే లేదు. కొత్త పరిశ్రమలు పెట్టడం గాని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న దాఖలాలు అసలే లేవు. పోలవరం లాంటి ప్రాజెక్టులు ఏమైనా పూర్తి చేశారంటే అది లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, పథకాల డబ్బులు రెవెన్యూ లోటు నిధులు క్రమం తప్పకుండా రాష్ట్రానికి వస్తూనే ఉన్నాయి. అలాగే పన్నుల రూపంలో ఆదాయం బాగానే ఉంది. ఈ మొత్తం నెలకు రూ. 12 వేల కోట్ల నుంచి 12.5 వేల కోట్ల వరకు ఉంటుంది. గత ఏడాది రూ.12 వేల కోట్ల రూపాయల పన్ను రాబడి వచ్చింది. రాష్ట్రంలో అభివృద్ధి జాడలు లేనప్పటికీ వ్యాపారాలు జీఎస్టీ లో 28% వృద్ధి సాధ్యం కావడం విశేషంగా చెప్పుకోవాలి. గత డిసెంబర్ వరకు జీఎస్టీ వసూలు రూ.2,532 కోట్లు రూపాయలు ఉండగా ఈ ఏడాది డిసెంబర్ లో రూ.3,182 కోట్లకు చేరాయి. రిజిస్ట్రేషన్ ఆదాయం కూడా గత ఏడాదితో పోల్చుకుంటే భారీగా రూ.3 వేల కోట్ల వరకు పెరిగింది. పెట్రోల్, మద్యం ధరలు ఎంతగా పెరిగినా దానిపై వచ్చే వాటా ఆదాయం మాత్రం తగ్గలేదు. ఇటు రాష్ట్రం పన్నుల రూపంలోనూ కేంద్ర పథకాలు, గ్రాంట్ల రూపంలో పోయిన ఏడాది ఒకటి 1,54,000 ఆదాయం లభించింది. 22బి 23లో ఇప్పటికే 75వేల కోట్ల అప్పులు, పెండింగ్ బిల్లులు రూ. 35 వేల కోట్ల వరకు ఉన్నాయి ఇవన్నీ కలిపితే ఈ సంవత్సరానికి ఈ ఆర్థిక సంవత్సరం 11 నెలల్లో అప్పులు రూ.1,10,600 కోట్లకు చేరినట్టయింది. మరి వచ్చే ఆదాయమంతా అన్ని ఏమైపోతున్నట్టు చిదంబర రహస్యంగానే మిగిలిపోయింది.రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకెళుతోందని, నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధి రాష్ట్ర చరిత్రలో ఎన్నడు జరగలేదని వైసిపి సర్కార్ ప్రగల్భాలు పలుకుతున్నది. రాబడి బాగానే ఉంది. అభివృద్ధి జరిగిన మాట నిజమే అనుకుందాం. అభివృద్ధికి చిన్న ఉదాహరణగా రహదారుల పరిస్థితిని చెప్పుకోవాలి. ఏ రాష్ట్రంలో ఏ రోడ్డయినా బాగుందా, నడవడానికి కూడా ప్రజల ఇబ్బంది పడే పరిస్థితి. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎన్ని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి, ఎన్ని లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియదు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను బతకనివ్వక పోతుంటే ఇతర రాష్ట్రానికి తరలిపోయే పరిస్థితి దాపురించింది.ఇన్వెస్టర్ల సమీట్‌లు అంటూ పెట్టేసినంత మాత్రాన పరిశ్రమలు రాష్ట్రానికి క్యూ కట్టవు. అన్ని రకాలుగా ఆలోచించుకొని పారిశ్రామికవేత్తలు రంగంలోకి దిగుతారన్న విషయం జగన్ సర్కారు కు తెలియనిది కాదు.

# స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రభుత్వ విష ప్రచారం

వైసీపీ, దాని అనుబంధ నీలిమీడియా స్కిల్ డెవలప్ మెంట్‌పై విషప్రచారానికి తెగబడ్డాయని, 4.5 రోజుల క్రితం సీఐడీ విచారించినవారిని ఈరోజే విచారిస్తున్నట్టు చేస్తున్న నీలిప్రచారం చూస్తుంటే, సొంతబాబాయ్ హత్యతో రక్తంతడిచిన చేతుల్ని కనిపించకుండా చేయడంకోసమే ఈ కొత్త రాజకీయకుట్రకు తెరలేపినట్టు అర్థమవుతోందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌లో టీడీపీప్రభుత్వం మాదిరే, సీమెన్స్ ..డిజైన్ టెక్ సంస్థలతో గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, జార?ండ్ ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకున్నాయి.. ఆయా రాష్ట్రాలు కూడా అవినీతిచేశాయన్నది జగన్ ప్రభుత్వ ఉద్దేశమా? "సాక్షాత్తూ ముఖ్యమంత్రి కార్యాలయమే నీలిమీడియాకు లీకులిస్తూ, స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పై ఉన్నవిలేనివి దుష్ప్రచారం చేస్తోంది. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి కార్యాలయ ప్రమేయం ఉందని ఆంగ్లమీడియాలో వచ్చిన కథనాల్ని బట్టి తెలుస్తోందని అన్నారు. తెలుగుదేశం ప్రభు త్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రయువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడంకోసం చంద్రబాబు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కు శ్రీకారంచుట్టారు. ఆక్రమంలో సీమెన్స్ సంస్థ, డిజై న్ టెక్ సొల్యూషన్స్ సంస్థతో టీడీపీ ప్రభుత్వం త్రైపాక్షిక ఒప్పందం చేసుకుంది. సీమెన్స్ సంస్థతో ఏపీప్రభుత్వం ఒప్పందంచేసుకోకముందు, తమిళనాడు, గుజరాత్, కర్ణాటక, ఝార్ఖండ్ రాష్ట్రాలు కూడా ఒప్పందంచేసుకున్నాయని అన్నారు. ఆయారాష్ట్రాల ఒప్పందాలన్నింటిలో సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలు ఆయాప్రభుత్వాలతోకలిసి త్రైపాక్షిక ఒప్పందాలు చేసుకున్నాయి. గుజరాత్ తో ఒప్పందం చేసుకున్నప్పుడు ఆనాడురాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీ సమక్షంలో ఆ రెండుసంస్థలు 2013లో ఒప్పందం చేసుకున్నాయి. అలానే అప్పటికర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమక్షంలో ఒప్పందాలు జరిగాయన్నారు. సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలు అన్ని రాష్ట్రప్రభుత్వాలతో ఒప్పందంచేసుకున్నట్టే చంద్రబాబుప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఆయా ఒప్పందాల్లో ప్రాజెక్ట్ కు సంబంధించిన మొత్తంవ్యయంలో రాష్ట్రప్రభుత్వాల వాటా 10శాతం, ఆయాసంస్థలవాటా 90శాతం ఉండేలా నిర్ణయించారు. వైసీపీ ప్రభుత్వం, ఏపీసీఐడీ వాదనప్రకారం ఆయారాష్ట్రాలు కూడా సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థల్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడ్డాయనుకోవాలా, స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అంచనావ్యయం రూ.3,300కోట్లు సూట్ కేసుల్లో వేసుకొని పొరుగుదేశాలకు తీసుకెళ్లినట్టు జగన్ ప్రభుత్వం, నీలిమీడియా దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఏపీప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ మొత్తం విలువను రూ.3,300కోట్లుగా నిర్ధారిస్తే, దానిలో ఆసొమ్మంతా తెలుగుదేశం నేతలు సూట్ కేసుల్లో వేసుకొని పొరుగుదేశాలకు తరలించినట్టు నీలిమీడియా నీతిమాలిన ప్రచారంచేస్తోంది. రూ.3,300కోట్లకు సంబంధించి అత్యంత అధునాతన సాంకేతికపరిజ్ఞానంతో కూడిన వివిధరకాల సాఫ్ట్ వేర్లను మాత్రమే ఆయా సం స్థలు రాష్ట్రంలోని స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలకు అందించాలని ఒప్పందంలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అంచనావ్యయంపై దుష్ప్రచారం చేస్తున్న నీలిమీడియా, ఇప్పుడున్న ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఎవరికైనా ఎలాంటి ఒప్పందాలు, కాగితాలులేకుండా నోటిమాటగా రూ.3000కోట్లు ఇవ్వమంటే ఇవ్వడం సాధ్యమవుతుం దేమో చెప్పాలన్నారు. ఆనాడు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌తో ఏపీప్రభుత్వం ఒప్పందం చేసు కున్నసమయంలో ప్రాజెక్ట్ అంచనావ్యయాన్ని మదింపుచేసే బాధ్యతను అప్పుడు ఐఏఎస్ గాఉన్న ప్రేమచంద్రారెడ్డికి అప్పగించారు. అదే ప్రేమచంద్రారెడ్డి కేంద్రప్రభుత్వ సంస్థ సీ.ఐ. టీ.డీతో మదింపు అంచనాలు తయారుచేయించిన మాటవాస్తవమో కాదో జగన్, అతని నీలి మీడియా సమాధానంచెప్పాలన్నారు. అదేతప్పయితే, ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో పనిచేస్తున్న ప్రేమచంద్రారెడ్డిని ఏపీ సీఐడీఎందుకు విచారించదు? టీడీపీప్రభుత్వం ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ద్వారా 2.94లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి, వారిలో 65వేల మందికి ఉద్యోగాలు కల్పించడంకూడా జరిగింది. ప్రాజెక్ట్ మొత్తం అవినీతిమయం అయితే, క్షే త్రస్థాయిలో 65వేల ఉద్యోగాలకల్పన ఎలా సాధ్యమవుతుందో నీలిమీడియా చెప్పాలని కోరారు. జగన్ ప్రభుత్వం తయారుచేసిన ఫోరెన్సిక్ ఆడిట్ ఆధారంగా ఏపీ సీఐడీ డిజైన్ టెక్ సంస్థను దానిఎండీని ముద్దాయిలుగా చేర్చి, సీమెన్స్ సంస్థను, దాని ఇండియా హెడ్ సుమన్ బోస్‌ను ఎందుకు ముద్దాయిలుగా చేర్చలేదు? రాష్ట్ర యువతభవిష్యత్ కోసం చంద్రబాబు తీసుకొచ్చిన ప్రాజెక్ట్‌ను నిర్వీర్యంచేసిన జగన్, కావాలనే ఆ ప్రాజెక్ట్ పై బురదజల్లుతూ దుష్ప్రచారంచేస్తోంది. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించిన జగన్ ప్రభుత్వం ఎలాంటి అవినీతిని గుర్తించిందో ఎందుకు బహిర్గతం చేయడంలేదు? ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక ఆధారంగా డిజైన్ టెక్ సంస్థను, దాని ఎండీని ముద్దాయిలుగా చేర్చిన ఏపీసీఐడీ, సీమెన్స్ సంస్థను ఎందుకు ముద్దాయిగా చేర్చ లేదు? ఏపీసీఐడీ సెలక్టివ్ ఇన్వెస్టిగేషన్ చేస్తోందని చెప్పడానికి ఇదే ఉదాహరణ. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వ్యవహారంలో రాజకీయంగా కొందర్నిమాత్రమే వేధింపులకు గురిచేయడమే ఏపీసీఐడీ ప్రధానలక్ష్యమని చెప్పడానికి ఇంతకంటే రుజువేం కావాలన్నారు. జగన్ ప్రభుత్వంలో తయారైన ఫోరెన్సిక్ ఆడిట్టే నిజమైతే, డిజైన్ టెక్ సంస్థ..దానిఎండీ తప్పుచేస్తే, త్రైపాక్షిక ఒప్పందంలో భాగస్వామి అయిన సీమెన్స్ సంస్థను, దాని ఎండీ సుమన్ బోస్ ను ఎందుకు వ దిలేసింది? 2009 నుంచి 2018 మార్చివరకు సుమన్ బోస్ సీమెన్స్ ఇండస్ట్రియల్ సాఫ్ట్ వేర్ కంపెనీకి ఇండియాహెడ్ గా పనిచేశారు. అతని హయాంలోనే సీమెన్స్ సంస్థ 5రాష్ట్రాలతో ఒప్పందంచేసుకుంది. ఆయా ఒప్పంద కార్యక్రమాల్లో సుమన్ బోస్ కూడా స్వయంగా పాల్గొన్నారన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ధూళిపాళ్ల సమాధానం ఇస్తూ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దృష్టికి ఈ వ్యవహారం వెళ్లడానికి ఏపీ ప్రభుత్వమే కారణమని, ఈడీకి ఇచ్చిన సమాచారంలో కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వాల్సినవరకే ఇచ్చి, కావాలనే నాటకాలు ఆడుతోందన్నారు. అసలు తలలు తెగాల్సింది బాబాయ్ హత్యకేసులో. కోర్టుకి వెళ్లి అరెస్ట్ నుంచి తప్పించుకున్నారు. మొన్నటివరకు నారాసుర రక్తచరిత్ర అన్నవారు. ఇప్పుడు సొంతచెల్లిని దోషినిచేసి సునీత రక్త చరిత్ర అంటున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగి, డబ్బులు టీడీపీ నేతలకు వస్తే, వారెవరో ఎక్కడినుంచి వచ్చాయో 4 ఏళ్ల నుంచి జగన్ ఎందుకు తేల్చలేకపోయాడు" అని ధూళిపాళ్ల నిలదీశారు.



ధూళిపాళ్ల నరేంద్ర కుమార్
(మాజీ శాసనసభ్యులు)

చెత్త పన్నును ఆస్తి పన్నుతో కలిపి వడ్డించనున్న సర్కార్. వడ్డీలు, చక్రవడ్డీలు వేసి భారీగా అదనపు సుంకం. ఆస్తి ఆధారిత పన్నుల అమలుతో జనాల నుంచి భారీగా పీకుడు. 2021-22లో 1, 412కోట్లు వసూళ్లు. ఇతర రాష్ట్రాల పట్టణాల కంటే మనకే అధికం. – దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



# కావాలనే లోకేశ్ పాదయాత్రకు అడ్డంకులు: రవిచంద్రయాదవ్



వైసిపి ప్రభుత్వం కావాలనే ఎన్నికల కోడ్ అమలంటూ లోకేశ్ పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తుందని టీడిపి సీనియర్ నేత బీదా రవిచంద్ర యాదవ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ " 11వ తేది సాయంత్రం నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది.. జిల్లా వదలి వెళ్ళండంటూనే.. 12వ తేది తంబళ్లపల్లెలో అభివృద్ధిపై మిథున్ రెడ్డి సవాల్‌కు పిలవడమేంటని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం లోకేశ్ పాదయాత్రకు అనేక విధాలుగా ఆటంకాలు కలిగిస్తూ వస్తోంది. ఎలాగైనా లోకేశ్ పాదయాత్ర ను అడ్డుకోవాలని చూస్తున్నారు. గడచిన 40 రోజులుగా అనేక ఆటంకాలు కలిగించారు. ఈ రోజు తెలవారుజామున 4 గంటలకు తంబళ్లపల్లి నియోజకవర్గంలో లోకేశ్ బృందం బసచేసిన చోటికి ఎమ్మార్వో వచ్చి బసచేసిన స్థలాన్ని ఖాళీ చేయమనడంలో అర్థంలేదు. బసచేసిన చోటు వివాదాస్పదమైంది. ఎందుకు బసచేశారు? అని ప్రశ్నించడం సబబేనా? అధికారుల నుంచి అనుమతులు తీసుకున్నాకే ఇక్కడ బస చేయడం జరిగింది. అనుమతుల పత్రాలను ఎమ్మార్వోకు చూపించడం జరిగింది. తాను ఇందుకోసం రాలేదని.. ఎన్నికల కోడ్ ఉన్నందున లోకేశ్ ఈ జిల్లాలో ఉండడానికి వీలు లేదు అని ఎమ్మార్వో అన్నారు. నిన్న సాయంత్రం లోకేశ్ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ విషయం మాట్లాడి వుండొచ్చు కదా? అంత వేకువజామున వెళ్లడమేంటి? ఇది బెదిరింపులకు దిగినట్లు కాదా? వేకువజామున గందరగోళ పరిస్థితులు సృష్టించారు. ఖాళీ చేయాలని మాట్లాడారు. ఏదైనా నోటీసు ఇవ్వదలచుకుంటే ఇవ్వాలని కోరగా.. ఎమ్మార్వో ఎన్నికల రూల్ బుక్ లో మార్క్ చేసి ఇచ్చి వెళ్లారు. ఎమ్మార్వో మార్క్ చేసి ఇచ్చిన పత్రాల్లో ప్రచారానికి వచ్చినవారు 5 గంటలకు ఈ ప్రాంతం ఖాళీ చేసి వెళ్లండని ఉంది. లోకేశ్ ఎన్నికల ప్రచారానికి తిరగడంలేదు. ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. ముందుగానే అనుమతులన్నా రాద్ధాంతం చేస్తున్నారు. ఇందులో కుట్ర కోణం దాగివుంది. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి లు అభివృద్ధిపై చర్చకు సిద్ధమంటున్నారు. వీరికి 12వ తేది సవాళ్లు ప్రతిసవాళ్లకు ఎవరూ అనుమతించరని తెలియదా? పాదయాత్రలో భాగంగా లోకేశ్ ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు తమ సమస్యలను వివరిస్తున్నారు. లోకేశ్ తన ప్రసంగాల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నిలదీయడం జరిగింది. ఇందుకు మిథున్ రెడ్డి సవాల్ విసిరారు. పత్రికల్లోనేమో సవాళ్లు విసిరి.. మమ్మల్ని ఎందుకు జిల్లా వదలి వెళ్లిపొమ్మంటున్నారు?. 12వ తేది సవాళ్లపై చర్చించడానికి అవకాశం ఉండదని తెలుసు అందుకే జిల్లా నుండి వెళ్లిపోవాలని బలవంతపెడుతున్నారు. రాత్రి నుంచి తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి.. డిఎస్పీలను, ఆర్డీవోలను, ఎమ్మార్వోలను, ఎస్ ఐలను దుర్భాషలాడుతూ బసచేసే చోట్లను ఖాళీ చేయించమని ఆదేశిస్తున్నారు. ప్రశాంతంగా జరిగే పాదయాత్రలను అడ్డుకుంటున్నారు. రచ్చ చేయండంటున్నారు. రాష్ట్ర అభివృద్ధికి మీరేం చేశారో? మేం ఏం చేశామో చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. లోకేశ్ ప్రచారానికి రాలేదు. మేం రెండు రోజులు మాకు అనుమతులు ఉన్న టెంట్లల్లోనే ఉంటాం. 13వ తేది సాయంత్రం వరకు ఎన్నికల కమిషన్ నిబంధనలను పూర్తిగా పాటిస్తాం. మమ్మల్ని ఎవరు అడ్డుకోవాలని చూసినా అది జరగదు. ఇవి పార్టీ గుర్తుల మీద జరిగే ఎన్నికలు కావు.. అయినా రాజకీయ పార్టీగా ఎన్నికల కమిషన్ కి, ప్రభుత్వ అధికారులకు పూర్తిగా మా సహకారం ఉంటుంది. నిబంధనల మేరకే నేడు పాదయాత్ర 5 గంటలలోపు ముగిస్తాం. మళ్లీ 13వ తేది 5 గంటల తర్వాతే కార్యక్రమాలు ఉంటాయని టిడిపి సీనియర్ నేత బీదా రవిచంద్ర యాదవ్ తెలిపారు.

# ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆలోచన మేరకు ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో గత కొంతకాలంగా డాక్టర్ రవి వేమూరి ఆధ్వర్యంలో వివిధ రకాల ట్రైనింగ్ క్లాసులు పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యూఎస్ఏ కి చెందిన హెల్త్ కేర్ సొల్యూషన్స్ లో స్పెషలైజేడ్ అయిన నార్మ్ సాఫ్ట్ కంపెనీ మంగళగిరి కేంద్రంగా చేస్తున్న ఇండియా బ్రాంచ్ లో ఎన్నారై టిడిపి సెల్ లో శిక్షణ పొందిన ఎనిమిది మంది డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు పొందారు. వీరందరికీ మార్చి 10వ తారీఖున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ మాధవి, ఎన్ఆర్ఐ టిడిపి సెల్ కోఆర్డినేటర్లు కె. బుచ్చి రాంప్రసాద్, చప్పిడి రాజశేఖర్, నార్మ్ సాఫ్ట్ కంట్రీ హెడ్ కరుణాకర్ రెడ్డి, ఐటి హెడ్ కిరణ్ పాల్గొన్నారు.

**నార్మ్ సాఫ్ట్ లో 120 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు...**

యూఎస్ లోని ఫ్లోరిడా కేంద్రంగా పనిచేస్తున్న నార్మ్ సాఫ్ట్ సాఫ్ట్వేర్ కంపెనీ ని గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఏపీ ఎన్నార్టీ ద్వారా 2018 లో మంగళగిరి ఎస్ ఆర్ టి టెక్ పార్క్ లో ఈ కంపెనీ సీఈవో కె. శ్రీధర్.. నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. నేడు 250 మందికి పైగా మంగళగిరి, హైదరాబాద్ బ్రాంచ్ లలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం వీరు డిగ్రీ చదువుకున్న వారికి 120 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. వీరందరికీ ఎన్నారై టిడిపి సెల్ ద్వారా కమ్యూనికేషన్లో శిక్షణ ఉచితంగా ఇచ్చిన తర్వాత ఈ కంపెనీలో ప్లేస్మెంట్ చేయడం జరుగుతుంది. ఆసక్తి గలవారు వెంటనే ఎన్నారై టిడిపి సెల్ వెబ్సైట్లో www.nritdp.com లో రిజిస్టర్ చేసుకొని లేదా తెలుగుదేశం సెంట్రల్ ఆఫీస్ లోని ఎన్నారై టిడిపి వారిని నేరుగా కానీ సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

# దొంగాటలా జగన్ పాలన: వర్ల



వైసీపీ పాలనలో ఎన్నికల ప్రక్రియ దొంగాటలా ఉంది తప్ప ఎన్నికలా లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్లపై సచివాలయంలో ఈసీకి వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ పాలనలో ఎన్నిక ప్రక్రియ అభాసుపాలవుతోంది. 7 వతరగతి చదవని వారు గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎలా అవుతారు? తిరుపతిలో ఒక చికెన్ షాపు అడ్రస్ తో 16 మందికి ఓటు హక్కు కల్పించారు. ఆ 16 మందిలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు చెందిన ఓటర్లంతా ఆ చిన్న గదిలో ఉన్నారని చెప్పటం అధికారులు దొంగ ఓట్లకు " సై" అన్నట్లు నిదర్శనం. డేటా ఎంట్రీలో పొరపాటు వల్లే చికెన్ షాపు అడ్రస్ తో ఓట్లు కల్పించామని తిరుపతి కలెక్టర్ వెంకట రమణారెడ్డి చెప్పటం కలెక్టర్ గా ఆయనకు తగని పని, ఇది సిగ్గుచేటు. ఆ కలెక్టర్ మీద ఎన్నికల కమిషన్ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. ఓటర్ లిస్టులో 30 శాతం బోగస్ ఓట్లే ఉన్నట్లుగా కన్పిస్తోంది. విశాఖపట్నంలో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఓటర్లకు వెండి బిస్కెట్లు పంచటంపై టీడీపీ, కమ్యూనిస్టు నేతలు పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యల్లేవు. పోలీసులు వైసీపీ నాయకులతో కుమ్మక్కయి వైసీపీ అభ్యర్థి వెండి బిస్కట్లు అక్కడ నుంచి వేరే చోటికి తరలించాక పోలీసులు తాపీగా వెళ్లారు. తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి లాంటి వాళ్లు, ఇలాంటి పోలీసులుంటే దొంగ ఓట్లు, అక్రమాలతో జగన్ ఏ ఎన్నికలైనా గెలవగలరు. దొంగ ఓట్లతో గెలవడానికి ఇక ఈసీ ఎందుకు, ఎన్నికలెందుకు? ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య అన్నారు. ఫిర్యాదుతో పాటు తిరుపతిలో చికెన్ షాపు దగ్గర విచారించిన వీడియో జత చేశారు.

ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణంలో ప్రశ్నించవలసిన అవసరం ఉంది. తమ కార్యాలయంలో హాజరుకావాలని తేజస్వి యాదవ్‌ను సీబీఐ పిలిచినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. "2017లో కూడా ఇలాగే జరిగింది. అప్పుడు మేము విడిపోయాం.

– నితీశ్ కుమార్, బీహార్ సీఎం



# కవితపై ఈడీ ప్రశ్నల వర్షం



ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో భారత రాష్ట్ర సమితి నాయకురాలు, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కుమార్తె కె.కవితను శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారిస్తోంది. ఇదే కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేయగా ఆయన న్యాయస్థానం ఆదేశాల మేరకు తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయి ప్రస్తుతం కవిత గురువారం ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని కలవాల్సి ఉంది. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ శుక్రవారం ఢిల్లీలో తన నిరాహారదీక్షను ఉటంకిస్తూ, కేంద్ర ఏజెన్సీ అంగీకరించిన తన విచారణను శనివారానికి వాయిదా

### మళ్లీ 16న రావాలని నోటీసులు

వేయాలని ఆమె ఈడీని కోరారు. తెలంగాణ కేబినెట్‌లోని మంత్రులు కె కవిత నివాసానికి చేరుకుంటున్నారు. ఆమె సోదరుడు, తెలంగాణ మంత్రి కె.టి.రామారావు శుక్రవారం రాత్రి చేరుకున్నారు. ఆమె తల్లి, అత్తమామలు కూడా ఢిల్లీలోనే ఉన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కుమార్తెకు సంఘీభావం తెలిపేందుకు పలువురు సీనియర్ మంత్రులు, పార్టీ నేతలు రాజధానికి వెళు _న్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, రాజ్యసభ ఎంపీ కే కేశవరావు ఆమె నివాసానికి చేరుకున్నారు. హైదరాబాద్‌లో వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలు, ఇప్పుడు ఎలాంటి ఏజెన్సీ దాడులను ఎదుర్కోవడం లేదని పోస్టర్లు వెలిశాయి. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్నారు. ఢిల్లీ కొత్త మద్యం పాలసీని రూపొందించడంలో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఆయనను అరెస్టు చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు దర్యాప్తులో కీలక దృష్టి కేంద్ర ఏజెన్సీలు "సౌత్ గ్రూప్"గా పిలిచే మధ్యవర్తులు, వ్యాపారులు, రాజకీయ నాయకుల నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టాయి. 'సౌత్ గ్రూప్'కి చెందిన కంపెనీలకు సహాయం చేయడానికి మద్యం పాలసీని సర్దుబాటు చేశారని సీబీఐ ఆరోపించింది. సిసోడియా ఎటువంటి సంప్రదింపులు లేకుండా పాలసీని తమకు అనుకూలంగా మలుచు కున్నారు. రాడార్ కింద ఉన్న "సౌత్ గ్రూప్" వ్యక్తుల్లో ఒకరైన కవిత తండ్రి చంద్రశేఖర్ రావు కేంద్రంలో కీలక ప్రతిపక్ష నేత. దీంతో బీజేపీ నేతృత్వంలోని కేంద్రంపై కేంద్ర సంస్థలను ఉపయో గించుకుని ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించి ప్రత్యర్థి బీజేపీ వేధింపులను అరికట్టేందుకు తాము పోరాడతామని కేసీఆర్ శుక్రవారం పార్టీ నేతలతో చెప్పినట్లు వార్తా సంస్థ పీటీఐ పేర్కొంది.

## రాహుల్ సభ్యత్వం రద్దు చేయండి : బీజేపీ

పార్లమెంట్ ఉభయసభల నుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే శుక్రవారం లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీని కోరారు.దీనిపై మరింత వివరాల కోసం దూబేని తమ ఎదుట హాజరు కావాలని కమిటీ సూచించింది. ప్యానెల్ చైర్ సునీల్ సింగ్‌తో పాటు టిఎంసి ఎంపి కళ్యాణ్ బెనర్జీ, కాంగ్రెస్ నుంచి కె సురేష్, సిపి జోషి, దిలీప్ ఘోష్, రాజా బస్రా, బీజేపీ నుంచి గణేష్ సింగ్ అందరూ శుక్రవారం హాజరయ్యారు. రాహుల్ ప్రసంగం ఇప్పటికే తొలగించనందు వల్ల అటువంటి ఉల్లంఘనకు ఎటువంటి సమర్థన లేదని ఎంపీలు కె. సురేష్, కళ్యాణ్ బెనర్జీ వాదించారని నివేదిక పేర్కొంది. డిఎంకె ఎంపి టిఆర్‌బాలు హాజరుకాలేదు. అయితే రాహుల్‌కు వ్యతిరేకంగా ఉపయోగించుకునే హక్కు లేదని ఆయన ప్యానెల్‌కు లేఖ రాశారు. మోషన్ ద్వారా డిమాండ్ చేశారు" అని నివేదిక పేర్కొంది.

## టేకాఫ్ అయిన వెంటనే అనూహ్య ల్యాండింగ్

బెంగళూరు నుంచి లక్నో బయల్దేరిన ఏఐఎక్స్ కనెక్ట్ విమానం సాంకేతిక లోపం కారణంగా టేకాఫ్ అయిన 10 నిమిషాలకే ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఇక్కడి కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం అత్యవసరంగా ల్యాండింగ్ చేసినట్లు ఎయిర్ ఏషియా అధికారులు తెలిపారు. అందిన సమాచారం ప్రకారం, విమానం ఐ5-2472 శనివారం ఉదయం 6.45 గంటలకు బయలుదేరింది. లక్నోలో ఉదయం 9 గంటలకు ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ల్యాండింగ్ అయింది.

## నలుగురు గోవుల స్మగ్లర్ల అరెస్టు

ఉత్తరప్రదేశ్ బరేలీ జిల్లాలో నలుగురు గోవు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు పోలీ సులు శనివారం తెలిపారు. శుక్రవారం బహేరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌కౌం టర్ జరిగిందని, గాయపడిన ఇద్దరినీ ఆసుపత్రిలో చేర్చినట్లు వారు తెలిపారు. బహేరిలోని అఖా, సక్రాస్ గ్రామాల్లో గోహత్య ఘటనల నేపథ్యంలో పోలీసులు అఖా నుంచి నలుగురిని అదుపు లోకి తీసుకున్నారని, వారు గో హత్యలో తమ పాత్రను అంగీక రించారని పోలీసు సూపరింటెండెంట్ (రూరల్) రాజ్‌కుమార్ అగర్వాల్ తెలిపారు.

## బాధించొచ్చు, స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదు : సిసోడియా

ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా తీహార్ జైలు నుండి ఒక సందేశాన్ని పంపారు. జైలు శిక్ష తనకు కష్టాలను కలిగిస్తేమోగానీ తన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదని ఆయన సందేశం పంపారు. 2021-22కి సంబంధించి ఇప్పుడు రద్దు చేయబడిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన , అమలులో అవినీతికి సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయికుడిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఫిబ్రవరి 26న అరెస్టు చేసింది. ఈ వారం ప్రారంభంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను అరెస్టు చేసింది.

'మీరు నన్ను జైలులో పెట్టడం ద్వారా ఇబ్బంది పెట్టవచ్చు, కానీ నా స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. బ్రిటిష్ పాలకులు కూడా స్వాతంత్ర్య సమరయోధులను ఇబ్బంది పెట్టారు కానీ వారి ఆత్మలు విచ్ఛిన్నం కాలేదు. జైలు నుంచి మనీష్ సిసోడియా సందేశమని హిందీలో ట్వీట్ చేశారు. సిసోడియాను సిబిఐ అరెస్టు చేయడంతో ఢిల్లీ మంత్రివర్గానికి రాజీనామా చేశారు.

## ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ రాజీనామా : టెక్ మహీంద్రాలో చేరిక

ప్రత్యర్థి టెక్ మహీంద్రాలో చేరేందుకు ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ మోహిత్ జోషి సంస్థకు రాజీనామా చేశారు. 2000 నుంచి ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్న మోహిత్ జోషి టెక్ మహీంద్రాకు మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓగా నియమి తులయ్యారు. డిసెంబర్ 20 నుంచి జోషి కొత్త పాత్రను చేపట్టను న్నారు. మోహిత్ జోషి భారతీయ ఐటీ రంగంలో సుదీర్ఘ కాలం పనిచేసిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లలో ఒకరిగా ఉన్న గుర్నాని స్థానంలో నియమిస్తారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ (డిసిగ్నేట్)గా మోహిత్ జోషి నియామకం డిసెంబర్ 19 నుంచి అమల్లోకి వస్తుంది. మోహిత్ జోషి శనివారం నుంచి సెలవులో ఉంటారని, వచ్చే జూన్ తొమ్మిది ఆయన కంపెనీలో పనిచేసే చివరి రోజని ఇన్ఫోసిస్ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి ఒక ప్రకటనలో తెలిపింది.

## పుల్వామా వితంతువుల కోసం బీజేపీ ర్యాలీ : ఉద్రిక్తం

బీజేపీ ఎంపి కిరోడి లాల్ మీనాపై దాడి జరిగిన తర్వాత శనివారం జైపూర్‌లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నివాసం వైపు పార్టీ మద్దతుదారులు కవాతు చేయడంతో నిరసన హింసాత్మకంగా మారింది. పోలీసులు, బీజేపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో పాటు బారికేడ్లను ఛేదించగా పోలీసులు లాఠీచార్జి చేయడంతో సీఎం నివాసానికి వెళ్లే దారిలో భారీ బందోబస్తుకు దారితీసింది. పోలీసులు కూడా నీటి ఫిరంగులు, బాష్పవాయువులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పుల్వామా వితంతువులు, కిరోడి లాల్‌కు న్యాయం జరగకపోతే తాము రాజస్థాన్‌ను 'కబ్రిస్థాన్' (సమాధి)గా మారుస్తామని నిరసనకారులు ఆగ్రహించారు. చాలామంది బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

## ఇక మిగిలింది కేజ్రీవాల్ అరెస్ట్ : సుకేష్



ఢిల్లీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి మద్యం పాలసీ కేసులో తదుపరి అరెస్ట్ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌దేనని కన్‌మ్యాన్ సుకేష్ చంద్రశేఖర్ అన్నారు. ఆయన్ని మనీలాండరింగ్ కేసులో శుక్రవారం ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కుంభకోణంలో మనీష్ సిసోడియా తర్వాత అరెస్ట్ అయ్యేది ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అని చంద్రశేఖర్ విలేకరులతో అన్నారు. మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్ పాత్ర ఉందని, త్వరలోనే బయటపెడతానని చెప్పారు. చంద్రశేఖర్ గతంలో కేజ్రీవాల్, సిసోడియా, ఇతర ఆప్ నేతలపై పలు ఆరోపణలు చేశారు. క్రిమినల్ కేసులో అరెస్టయిన తన భర్తకు బెయిల్ ఇప్పించేందుకు మల్వీందర్ సింగ్ భార్య జప్నా సింగ్‌ను రూ. 3.5 కోట్లకు మోసం చేశాడని ఆరోపిస్తూ సుకేష్ చంద్రశేఖర్ గతేడాది అరెస్టయ్యాడు. సింగ్ ఫోర్టిస్ హెల్త్‌కేర్ మాజీ ప్రమోటర్. తాజాగా మూడో మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యాడు. శుక్రవారం కోర్టు చంద్రశేఖర్‌ను మార్చి 18 వరకు జ్యూడీషియల్ కస్టడీకి పంపింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



యుద్ధాన్ని నిరోధించడం, యుద్ధంలో చొరవ తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. నిజమైన యుద్ధం కోసం వివిధ పరిస్థితులలో విభిన్న రీతిలో అనుకరణ విన్యాసాలను తీవ్రతరం చేయాలి.

- కిమ్, ఉత్తర కొరియా

# పాక్ పశ్చాత్తాపంపై పలు అనుమానాలు

## ఉద్రిక్త ప్రసంగాలతో సయోధ్య ఎలా?!

భారత్-పాక్‌ల మధ్య దశాబ్దాలుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. అయితే 2023 జనవరిలో, పాకిస్థాన్ అకస్మాత్తుగా శాంతి చర్చలు ప్రారంభించాలనే కోరికను వ్యక్తంచేసింది. అయితే, ఈ ప్రతిపాదన కంటితుడుపు చర్యగానే భారతీయులు భావిస్తున్నారు. పాక్ పాలకుల నిజాయితీపై చాలా మంది భారతీయులకు సందేహాలున్నాయి. శాంతి కోసం పాకిస్థాన్ పిలుపుని భారతదేశం సందేహించటానికి మూడు ప్రధాన కారణాలున్నాయి. మొదటిది, గతంలో పాకిస్థాన్‌కు సహాయం అందించడం దాని భౌగోళిక రాజకీయ లక్ష్యంపై ఎలాంటి ప్రభావం చూపలేదు. హఫీజ్ సయీద్, మౌలానా మసూద్ అజార్, దావూద్ ఇబ్రహీం వంటి ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోంది. జైష్-ఎ-మహ్మద్, లష్కరే తోయిబా, దాదాపు 81 ఇతర



నిషేధిత తీవ్రవాద గ్రూపులకు చెందిన మిలిటెంట్లు ప్రస్తుతం పాకిస్థాన్‌లో పనిచేస్తున్నారు. మదర్సాలు యువకులను తీవ్రవాదం చేస్తూనే ఉన్నాయి. వారి మనస్సుల్లో విద్వేషం, మతోన్మాదంతో నింపుతున్నాయి. దీనికి తోడు పాకిస్థాన్ చైనాతో రహస్య సంబంధాలు కొనసాగిస్తుంది. పాక్ ఆక్రమిత కశ్మీర్, బలూచిస్థాన్‌లో చైనా అధికారులు, సైనిక అధికారులు కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలు కల్పిస్తోంది. రెండోది - లోతైన అంతర్గత విభజన, పౌర అశాంతి దేశాన్ని పీడించడంతో పాకిస్థాన్ ప్రభుత్వం అనిశ్చిత స్థితిలో ఉంది. అనేక విభిన్న వేర్పాటువాద గ్రూపులు ఇప్పటికీ దానిని కూల్చివేయడానికి చురుకుగా ప్రయత్నిస్తున్నప్పుడు భారతదేశం పాకిస్థాన్ ప్రభుత్వ వాగ్దానాలపై ఆధారపడదు. పాకిస్థాన్ ప్రాదేశిక సమగ్రతను నిర్ధారించడానికి పాక్ సైన్యం చేయగలిగినదంతా చేస్తున్నప్పటికీ అతిగా సాగదీయడం, పాకిస్థాన్ జాతీయ ప్రయోజనాల అస్పష్టత, మొత్తం రాజకీయ అస్థిరత నిర్వహణను చాలా కష్టతరం చేస్తున్నాయి.

మూడోది - సౌదీ అరేబియా, యుఎఇ వంటి దేశాలు ఆధునికీకరణ, మరింత సహనశీల విలువలను పొందుపరుచుకుంటున్న తరుణంలో పాకిస్థాన్ తిరిగి మధ్యయుగవాదంలోకి పడిపోతోంది. "ఆధునిక" పాకిస్థాన్‌లో సహనశీల ముస్లిం వర్గమైన అహ్మదీయాలకు చెందిన మతపరమైన స్థలాలను నాశనం చేయడం సర్వసాధారణంగా మారింది. వీటన్నిటికీ మించి సందర్భం ఉన్నా లేకపోయినా అంతర్జాతీయ వేదికలపై కశ్మీర్ ప్రస్తావన తీసుకురావడం, భారత్ చేత చివాట్లు తినడం పాక్‌కు పరిపాటిగా మారింది. అంటే నోటితో పొగుడుతూ నొసలు చిట్లించే పాక్ విధానాలను భారత్ అంత తేలిగ్గా ఎలా విశ్వసిస్తుందని పాక్ భావిస్తోందో అర్థం కావడం లేదు.

## చైనా కొత్త ప్రీమియర్ లీ కియాంగ్

బీజింగ్ - చైనా పార్లమెంటు శనివారం అధ్యక్షుడు జి జిన్‌పింగ్ సన్నిహితుడు లీ కియాంగ్‌ను దేశ కొత్త ప్రీమియర్‌గా ధ్రువీకరించింది. రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను పర్యవేక్షిస్తూ గత 10 సంవత్సరాలుగా ఆ పదవిలో ఉన్న లీ కెకియాంగ్ తర్వాత కియాంగ్ ఆ పదవిని అధిష్టించనున్నారు. నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పీసీ) వార్షిక సెషన్, పాలక కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) ప్రతిపాదనలను మామూలుగా ఆమోదించే ఒక ఉత్సవ సంస్థ.లీ క్వియాంగ్ అభ్యర్థిత్వాన్ని క్జి స్వయంగా ప్రతిపాదించిన తర్వాత ఆమోదించింది. క్జి అంతర్గత సర్కిల్‌లో వ్యాపార అనుకూల రాజకీయవేత్తగా పేర్కొన్న 63 ఏళ్ల లి కియాంగ్, సీపీసీ తర్వాత క్జి, ప్రభుత్వ రెండో ర్యాంక్ అధికారిగా ఉంటారు.

## బైడెన్‌కు మరో ఇద్దరు భారతీయ అమెరికన్ సలహాదారులు

వాషింగ్టన్ - అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ శుక్రవారం ఇద్దరు భారతీయ అమెరికన్లను ఫ్లెక్స్ సీఈఓ రేవతి అద్వైతి, నేచురల్ రిసోర్సెస్ డిఫెన్స్ కౌన్సిల్ సీఈఓ మనీష్ బాప్నాలను వరుసగా వాణిజ్య విధానం, రాయబార సలహా కమిటీల్లో నియమించారు. అమెరికా వాణిజ్య విధానం అభివృద్ధి, అమలు, పరిపాలన విషయాలపై దేశ వాణిజ్య ప్రతినిధికి మొత్తం విధాన సలహాలు అందించే సలహా కమిటీకి 14 మంది వ్యక్తులను నియమించాలని బైడెన్ ఆదేశించారు. వాణిజ్య ఒప్పందాల్లోకి ప్రవేశించే ముందు లక్ష్యాలు, విధానాల విషయంపై చర్చించడం, వాణిజ్య ఒప్పందాల అమలు ప్రభావం, ఒకసారి ప్రవేశించిన ఏదైనా వాణిజ్య ఒప్పందం ఆపరేషన్‌కు సంబంధించిన విషయాలు, అభివృద్ధి, అమలు, పరిపాలనకు సంబంధించి ఉత్పన్నమయ్యే ఇతర అంశాలు వీటిలో ఉన్నాయి.

# ఇరాన్, సౌదీ సంబంధాల పునరుద్ధరణ

రియాద్ - ఇరాన్, సౌదీ అరేబియా దౌత్య సంబంధాలు పునఃస్థాపించుకోవడానికి, రెండు నెలల్లో తమ రాయబార కార్యాలయాలను తిరిగి తెరవడానికి అంగీకరించాయని ఇరాన్, సౌదీ ప్రభుత్వ మీడియా తెలిపింది. శుక్రవారం బీజింగ్‌లో జరిగిన చర్చల్లో ఈ ఒప్పందం కుదిరింది. సౌదీతో చర్చలు సంబంధాలు పునరుద్ధరిస్తామని ఇరాన్ ఉన్నత దౌత్యవేత్త చెప్పారు. సౌదీ విదేశాంగ మంత్రి యెమెన్ యుద్ధాన్ని ముగించే దిశగా పురోగతిని చూస్తున్నారు. ఇజ్రాయెల్ వాహకాల కోసం తన గగనతలాన్ని తెరవడంలో ఒమన్ సౌదీతో కలిసింది. ఇరాన్ స్టేట్ మీడియా సౌదీ జాతీయ భద్రతా సలహాదారు ముసాద్ బిన్ మొహమ్మద్ అల్-ఐబాన్, చైనా అత్యంత సీనియర్ దౌత్యవేత్త వాంగ్ యితో ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ అలీ శంఖానీ కలిసివున్న వీడియోను పోస్ట్ చేశారు. నిర్ణయాన్ని అమలు చేసిన తర్వాత, రాయబారుల మార్పిడికి ఎద్ధం కావడానికి ఇరు దేశాల



విదేశాంగ మంత్రులు సమావేశమవుతారని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ తెలిపింది. సౌదీ అరేబియా మరియు ఇరాన్ సంయుక్త ప్రకటనను కూడా ప్రచురించినప్పుడు సౌదీ ప్రెస్ ఏజెన్సీ ఒప్పందాన్ని ధ్రువీకరించింది. 2001లో సంతకం చేసిన భద్రతా సహకార ఒప్పందాన్ని సక్రియం చేయడానికి రియాద్, టెహ్రాన్ అంగీకరించినట్లు ప్రకటన పేర్కొంది.

# సిలికాన్ వ్యాలీ బ్యాంక్ మూత: డిపాజిట్ల కోసం క్యూ కట్టిన కస్టమర్లు

అమెరికాలోని సిలికాన్‌వ్యాలీ బ్యాంక్ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడంతో పెట్టుబడిదారులు, డిపాజిటర్లు తమతమ డిపాజిట్లను వెనక్కి తీసుకునేందుకు క్యూ కట్టారు. డిపాజిటర్లు, పెట్టుబడిదారులకు చెందిన మొత్తం 42 బిలియన్ డాలర్ల సొమ్ము బ్యాంకు




చెల్లించాల్సి ఉంటుంది. శుక్రవారం రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం, పెట్టుబడిదారులు మరియు డిపాజిటర్లు గురువారం నాడు సిలికాన్ వ్యాలీ బ్యాంక్ నుంచి 42 బిలియన్ డాలర్లను విత్ డ్రా చేయడానికి బ్యాంక్‌కు క్యూ కట్టారు. కాలిఫోర్నియా బ్యాంక్ రెగ్యులేటర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ప్రొటెక్షన్ అండ్ ఇన్నోవేషన్ శుక్రవారం బ్యాంక్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం మార్చి 9న వ్యాపారం ముగిసే సమయానికి, బ్యాంక్ 958 మిలియన్ డాలర్ల ప్రతికూల నగదు (నెగటివ్ క్యాష్) నిల్వను కలిగి ఉంది. కస్టమర్లకు చెల్లించాల్సినంత నగదు బ్యాంకులో లేదు.

ఫెడరల్ రిజర్వ్ తన నగదు లేఖను బ్యాంక్ ప్రాసెస్ చేయడానికి చెక్‌లు, ఇతర లావాదేవీల జాబితాను ఎస్‌వీబీకి పంపినప్పుడు కాలిఫోర్నియా రెగ్యులేటర్ ప్రకారం దానికి అనుగుణంగా తగినంత కరెన్సీని సేకరించడంలో విఫలమైంది. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రెగ్ బెకర్ బుధవారం షేర్ హోల్డర్లకు పంపిన లేఖతో ఈ సమస్య వెలుగులోకి వచ్చింది. పరుగు మొదలైంది. యుఎస్ ట్రెజరీలు, తనఖా ఆధారిత సెక్యూరిటీల అమ్మకాలపై బ్యాంక్ 1.8 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. దాని ఆర్థిక స్థితిని పెంచడానికి 2.25 బిలియన్ డాలర్ల మూలధనాన్ని సేకరించే ప్రణాళికను వివరించింది. కాలిఫోర్నియా డీఎఫ్‌పీఐ ద్వారా బ్యాంక్ మూసివేశారు. ఎఫ్‌డీఐసీ రిసీవర్‌షిప్‌లో ఉంచారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రయాణాలకు వెళ్లాలనుకున్నప్పుడు వచ్చే పెద్ద సందేహం ఎక్కడికి వెళ్లాలి? ఇది నిర్ణయించుకున్న తరువాత హాస్టల్స్, హొటల్స్‌లో మీ బసను ముందే బుక్ చేసుకోవడం ద్వారా ఎలాంటి చింతలేని ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు.





# జర్నీలో లగేజి మోయలేక పోతున్నారా?

మనం ఎంత వేగంగా గమ్యాన్ని చేరుకున్నా.. లగేజ్ దగ్గర వెయిట్ చేయడం వల్ల సమయం వృథా అవుతుంది. వేలకువేలు పోసి విమానం టికెట్ కొన్నా కూడా ఉపయోగం లేకుండాపోతుంది. ఇక, అత్యవసరమైన పని ఉంటే అంతే సంగతులు. ట్రాలీలో బరువైన లగేజ్ మోసుకెళ్లలేక ఇబ్బందిపడేవారూ ఉంటారు. ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నది.. కార్టర్‌ఎక్స్. ఒక్క క్లిక్ చాలు. మన బ్యాగేజ్‌ను ఎయిర్‌పోర్ట్‌కు.. అట్నుంచి గమ్యస్థానానికి తీసుకెళ్లాల్సిన తలనొప్పి ఉండదు. ఆ బాధ్యత కార్టర్‌ఎక్స్ తీసు కుంటుంది. కార్టర్‌ఎక్స్ బెంగళూరుకు చెందిన స్టార్టప్. దీని ఫౌండర్ కమ్ సీయీవో హర్షవర్ధన్. రమ్యారెడ్డి కో-ఫౌండర్. దేశంలో ఈ తరహా సేవలు అందిస్తున్న ఏకైక డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఇదే. విమానాశ్రయం నుంచి లగేజీ నేరుగా ఇంటికి తీసుకురావడం, ఇంటినుంచి విమానాశ్రయానికి చేర్చడం ఈ స్టార్టప్ ప్రత్యేకత. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయోగాత్మకంగా సేవలు ప్రారంభించారు. త్వరలోనే కార్టర్‌ఎక్స్ సేవలను దేశవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నాలు చేస్తున్నారు హర్షవర్ధన్. ప్రతీ బ్యాగేజ్ 32 కిలోలకు మించి ఉండకూడదు. ఎంచుకున్న సర్వీస్ ఆధారంగా ఒక్కో బుకింగ్‌కు గరిష్ఠంగా ఎనిమిది బ్యాగ్‌లకు అనుమతి ఇస్తారు. నాన్ ఎయిర్‌పోర్ట్ సేవల కోసం ప్రతి బుకింగ్‌లో ఒక పార్సిల్‌కు అనుమతి ఉంటుంది. బ్యాగుల సంఖ్య, లొకేషన్ నుంచి ఎయిర్‌పోర్ట్ మధ్య దూరం తదితర అంశాల ఆధారంగా చార్జీలు నిర్ణయిస్తారు. యూకేలో %ూఅతీఱూశీతీ%, దుబాయ్‌లో %ఱఖట్గ% వంటి సంస్థలు ఈ తరహా సేవలు అందిస్తున్నాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) డాటా ప్రకారం.. 2024 నాటికి భారతీయ విమానయానం, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా అవతరిస్తుందనీ.. బ్యాగేజ్ వ్యాపారం 8-10 శాతం పెరుగుతుందని అంచనా.

కళలు



## ఒంటరి మహిళా యాత్రికుల కోసం స్టార్టప్

ప్రియాన్ష మిశ్రా.. ఒంటరి మహిళా యాత్రికుల కోసం తన సహచరి సృష్టి మెందేకర్‌తో కలిసి 'ఆన్ హర్ వే' అనే స్టార్టప్ ఏర్పాటుచేసింది. ఇద్దరూ మణిపాల్ ఇన్‌స్టిట్యూట్‌లో కలిసి చదువుకున్నారు. ఆ తర్వాత మైక్రోసాఫ్ట్‌లో పనిచేశారు. కలిసి ప్రయాణాలు చేశారు కూడా. 'ఆన్ హర్ వే' సాయం తీసుకుంటే.. ప్రయాణం, ఆతిథ్యం నుంచి పర్యాటక ప్రదేశాల సందర్శన వరకు అన్ని బాధ్యతలూ వాళ్లే చూసుకుంటారు. ఆ బృందంలో అందరూ స్థానిక మహిళలే ఉంటారు. 'ప్రయాణంతో ఆలోచనల విస్తృతి పెరుగుతుంది. ఆత్మవిశ్వాసం వస్తుంది. అప్పుడే సాధికారత సాధ్యం అవుతుంది' అంటారు ప్రియాన్ష. వ్యక్తిగతంగా తనకూ భ్రమణకాంక్ష ఎక్కువే. ఒంటరి యాత్రలనే ఇష్టపడుతుంది. కానీ, ఆ ప్రయాణంలో అనేక చేదు అనుభవాలు ఎదురయ్యాయి. ఆ ఇబ్బందులు మరొకరికి రాకూడదనే 'ఆన్ హర్ వే'కు ప్రాణంపోశారు. ఇప్పటికే ఐదువేల మంది ఒంటరి యాత్రికులు ఈ స్టార్టప్ సాయంతో దేశమంతా చుట్టొచ్చారు. ప్రత్యేకించి గోవా వెళ్లే యువతుల కోసం తాజాగా ఓ కార్యక్రమం చేపట్టారు ప్రియాన్ష, సృష్టి.



## తులిప్ గార్డెన్ అందాలు చూడతరమా...

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రీనగర్‌లోని తులిప్ గార్డెన్ రంగురంగుల విరులు పర్యాటకులకు కనువిందు చేయనున్నాయి. ఏటా పుష్పాలు వికసించే సీజన్‌లో పర్యాటకుల సందర్శనార్థం ఈ గార్డెన్‌ను తెరుస్తుంటారు. ఈ పూదోటలో ఐదు రంగుల్లో తులిప్ పుష్పాలు దర్శనమిస్తాయి. తులిప్ పూలతోపాటే చాలా రకాల ఇతర పుష్పాలు కూడా తులిప్ గార్డెన్‌కు వచ్చే పర్యాటకులను ఆకర్షిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా నగరాల్లో తులిప్ పూల గార్డెన్‌లు ఉన్నాయి. అయితే శ్రీనగర్‌లోని తులిప్ గార్డెన్ మాత్రం ఆసియా ఖండంలోనే అతిపెద్దది. ఈ గార్డెన్ విస్తీర్ణం ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 30 హెక్టార్‌లు ఉంది. ప్రతి ఏటా వసంత రుతువులో పుష్పాలు వికసిస్తుంటే ఈ గార్డెన్‌ను తెరుస్తారు. అదేవిధంగా ప్రతి ఏడాది తులిప్ ఫెస్టివల్ పేరుతో ఉత్సవాలను కూడా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు తులిప్ ఫెస్టివల్ జరగనుంది. అంటే ఈ 20 రోజులపాటు రంగురంగుల తులిప్ పుష్పాలు, రకరకాల ఇతర పుష్పాలు పర్యాటకులకు కనువిందు చేయనున్నాయి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'నాటు నాటు' పాటకు ఖచ్చితంగా ఆస్కార్ వస్తుందని నమ్ముతున్నా. రెడ్ కార్పెట్‌పై నడిచేది మేము కాదని, యావత్ భారతదేశం. ఆస్కార్ వేడుకల్లో పాల్గొంటున్నప్పుడు మా గుండెల్లో మా దేశాన్ని మోయబోతున్నాం. అందుకు మేము గర్వంగా ఫీల్ అవుతాం -ఎన్టీఆర్





17

'రైటర్ పద్మభూషణ్' చిత్రం మార్చి 17వ తేదీ నుంది జీ5లో స్ట్రీమింగ్ కానుంది.



## తొలిసారి నా ముఖాన్ని చూసుకున్నప్పుడు భయపడ్డాను

తెరపై మరింత ఆకర్షణీయంగా కనిపించడానికి కొందరు కథానాయికలు కాస్మొటిక్ సర్జరీలు చేయించుకోవడం మామూలు విషయమే. ఇప్పటికే పలువురు అగ్ర తారలు సర్జరీల ద్వారా తమ అందాలకు మెరుగులుదిద్దుకున్నారు. ప్రస్తుతం హాలీవుడ్ సినిమాల్లో సత్తా చాటుతూ గ్లోబల్‌స్టార్‌గా రాణిస్తున్న ప్రియాంకచోప్రా సైతం కెరీర్ తొలినాళ్లలో తన ముక్కుకు కాస్మొటిక్ సర్జరీ చేయించుకుందట. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఆమె మాట్లాడుతూ 'సినిమాల్లోకి వచ్చిన తొలినాళ్లలో నా ముక్కు రూపం నచ్చేది కాదు. దాంతో సర్జరీ చేయించుకున్నా. అయితే బ్యాండేజ్ తొలగించి తొలిసారి నా ముఖాన్ని చూసుకున్నప్పుడు భయపడ్డాను. వేరెవరినో చూస్తున్నాననే భావన కలిగింది. అనవసరంగా సర్జరీ చేయించుకున్నానని బాధపడ్డాను. అయితే కొన్ని రోజుల తర్వాత అంతా సర్దుకుంది. నా కొత్త రూపానికి అలవాటుపడ్డాను' అని చెప్పుకొచ్చింది. ఆమె నటించిన 'సిటాడెల్' వెబ్‌సిరీస్ త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది.



## తమ్మారెడ్డి వ్యాఖ్యలపై కొనసాగుతున్న వివాదం

ఆర్ఆర్ఆర్‌పై దర్శక నిర్మాత తమ్మారెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతున్నాయి. తమ్మారెడ్డి వ్యాఖ్యలపై రాఘవేంద్రరావు, నాగబాబు స్పందించారు. రాఘవేంద్రరావు మాట్లాడుతూ తెలుగు సినిమాకు, తెలుగు నటులకు, తెలుగు సాహిత్యానికి, తెలుగు దర్శకులకు ప్రపంచ వేదిక మీద వస్తున్న పేరును చూసి గర్వపడాలి. 80 కోట్ల రూపాయల ఖర్చు అంటూ చెప్పడానికి నీ దగ్గర లెక్కల వివరాలు ఉన్నాయా? జేమ్స్ కామెరూన్, స్పీల్‌బర్గ్ వంటి దర్శకులు డబ్బులు తీసుకుని మన సినిమా గొప్పదనాన్ని పొగుడుతున్నారని నీ ఉద్దేశమా?' అని అన్నారు. నాగబాబు స్పందిస్తూ గతంలోనూ భరద్వాజ పవన్ కళ్యాణ్, చిరంజీవి గురించి, వారి రాజకీయ ప్రస్థానం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు ఎన్నో వేశారు. అప్పుడు ఎందుకని ఊరుకున్నాం. కానీ ఇకపై సహించం' అన్నారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా తొలి వన్డే మ్యాచ్ మార్చి 17వ తేదీ నుంచి జరగనుంది.



## ఛాంపియన్‌కు షాక్.. జర్మనీపై భారత్ విజయం

హాకీ ప్రపంచ చాంపియన్ జర్మనీకి భారత్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 3-2 తేడాతో జర్మనీపై అద్భుత విజయం సాధించింది. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా తరఫున సుఖ్‌జీత్‌సింగ్ (31ని, 42ని) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, హర్మన్‌ప్రీత్‌సింగ్ (30ని) మరో గోల్ చేశాడు. కాఫ్‌మన్ ఫిలిప్ (44ని), మిచెల్ (57ని) జర్మనీకి గోల్స్ అందించారు. ప్రపంచకప్ టోర్నీ తర్వాత ఆడిన తొలి మ్యాచ్‌లోనే జర్మనీ ఓటమి చవిచూసింది. ఆదివారం భారత్, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ జరుగనుంది.

### ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

యూపీ x ముంబై
(సా.7.30 నుంచి)

## ఆసీస్‌పై గిల్ సెంచరీ.. భవిష్యత్తు సూపర్ స్టార్ అంటున్న ఫ్యాన్స్!



ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ చెలరేగాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే మంచి కమాండింగ్‌గా ఆడిన అతను.. తన కెరీర్‌లో రెండో టెస్టు సెంచరీ పూర్తిచేసుకున్నాడు. మూడో రోజు ఆట మొదలైన తర్వాత చక్కగా బ్యాటింగ్ చేసిన అతను.. ఎక్కడా పొరపాటు చేయకుండా ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. రోహిత్ శర్మ (35) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. భారత్ తరఫున 17 వేల పరుగులు పూర్తి చేసుకున్న కాసేపటికే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత ఛటేశ్వర్ పుజారా (42)తో కలిసి గిల్ తన ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న గిల్.. అదే జోరు కొనసాగించాడు. ఎక్కడా పొరపాటు చేయకుండా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. ఈ క్రమంలోనే తన కెరీర్‌లో రెండో టెస్టు సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అంతకుముందు గతేడాది చివర్లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీసులో అతను తన తొలి టెస్టు సెంచరీ చేసిన సంగతి తెలిసిందే. ఇలా గిల్ సెంచరీ చేయడం చూసిన ఫ్యాన్స్ చాలా సంతోషిస్తున్నారు. రాహుల్ స్థానంలో గిల్‌ను తీసుకోవడం ఇందుకే మంచి నిర్ణయం అని అంటున్నారు. రాహుల్ వరుసగా విఫలమైతే.. గిల్ మాత్రం తను ఆడిన మూడో ఇన్నింగ్స్‌లోనే సెంచరీ చేశాడని మెచ్చుకుంటున్నారు. అయితే కొందరు మాత్రం ఈ పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తోందని, ఇక్కడ రాహుల్ అయినా రెచ్చిపోయేవాడని విమర్శలు చేస్తున్నారు. కానీ గిల్ అభిమానులు మాత్రం రాహుల్ కన్నా గిల్ వందరెట్లు బెటర్ అని, ఇలా సెంచరీలు చేసే ఫామ్‌లో ఉన్నాడు కాబట్టి గిల్‌ను ఆడించాలని వాదిస్తున్నారు. ఏదేమైనా గిల్ సెంచరీతో భారత జట్టు కూడా ఆసీస్ చేసిన స్కోరుకు గట్టి పోటీ ఇవ్వడం ఖాయమని తెలుస్తోంది.

